RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 57 పేజీలు: 08 మంగళవారం 12 ఆగస్టు 2025





## ఓట్ల చోరీ మీ పనే

ప్రజా గొంతుక డెస్క్ ఓట్ల చోరీ' అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ వ్యాప్తంగా 'ఓట్ల చోరీ' అంశంపై చర్చ జరగడం బాగానే ఉందన్నారు. కానీ, తెలంగాణ ఎన్నికల మెనిఫెస్టోలో 420 వాగ్దానాలు, ఆరు గ్యారంటీలను ఆయా దిన పత్రికల్లో ప్రొజెక్ట్ చేస్తూ పవిత్రమైనవిగా కాంగ్రెస్ నాయకులు చూపారని ఆరోపించారు. అలా తప్పుడు ప్రకటణలో అధికారంలోకి వచ్చిన వారు 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఆరోపించారు. ఓట్లు, సీట్లు సాధించిన తర్వాత ఆ హామీలను నెరవేర్చే విషయాన్ని పూర్తి విస్మరించారని.. ఇది ఓట్ల చోరీ కాదా.. రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండొద్దు

ప్రజా గొంతుక డెస్క్ కుక్క కాటు సంఘటనలపై సుమోటోగా దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఢిల్లీ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది.నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తీసుకెళ్లడం ప్రారంభించాలని, వాటిని షెల్టర్లలో ఉంచాలని, వీధులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పట్టుకున్న కుక్కలను వదలవద్దని ఆదేశించింది. అలాగే రోడ్లపై "విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను తొలగించడానికి ఆటంకం కలిగించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని కోర్టు హెచ్చరించింది. అలాగే కుక్క కాటు కేసులను నివేదించడానికి వారంలోపు హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది.

## నాలుగు కీలక బిల్లులు ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ లోక్‌సభ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభలో ప్రవేశపెట్టిన రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు.యాంటీ డోపింగ్ బిల్లు కూడా నూతన చట్టమే అనే తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న డోపింగ్ విధానాలను ఇది సమర్థిస్తుందని పేర్కొన్నారు. పారదర్శకంగా డోపింగ్ చర్యలు చేపట్టే విధంగా చూడనున్నట్లు చెప్పారు. చర్చల అనంతరం నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ బిల్లులు లోక్‌సభలో ఆమోదించబడ్డాయి







## హైడ్రా మార్షల్స్ విధులకు బహిష్కరణ

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ (హైడ్రా)లోని మార్షల్స్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.జీతాలు తగ్గించడంతో మార్షల్స్ విధులను బహిష్కరించారు. విధుల బహిష్కరణతో మాన్సూన్ ఆపరేషన్‌పై ప్రభావం పడింది. హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలకు అంతరాయం కలిగింది. ట్రైనింగ్ కార్యక్రమం, ప్రజావాణి సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.





## ఈసీ కార్యాలయానికి రాహుల్ ర్యాలీ

ప్రజా గొంతుక డెస్క్ ఉదయం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన రాహుల్, ఇతర ఇండియా కూటమి ఎంపీలు అక్కడి నుంచి ఓట్ల చోరీపై నిరసన తెలిపేందుకు ఎన్నికల సంఘం కార్యాలయానికి భారీగా ర్యాలీగా బయలుదేరారు. ఢిల్లీ రోడ్లపై భారీ ఎత్తున తరలివచ్చిన ఇండియా కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలు, ఎంపీలతో ఈ ర్యాలీ సాగింది. అయితే ఈసీ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు రాహుల్ సహా ఇతర ఇండియా కూటమి ఎంపీల్ని అదుపులోకి తీసుకున్నారు.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

ప్రజా గొంతుక డెస్క్ రాబోయే గణేష్ ఉత్సవాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా, శాంతియుత వాతావరణంలో జరగాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సహకారం అవసరమని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, ఈ నెల 27న ప్రారంభమై సెప్టెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించనున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది.

## మినిమమ్ బ్యాలెన్స్ బ్యాంకుల ఇష్టం

ప్రజా గొంతుక డెస్క్ బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు.కనీస సగటు బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదు" అని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 12 ఆగస్టు 2025



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి ఆంజనేయులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 11 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గల శివయ్య గూడెంలో మాలోత్ లక్ష్మి(తార) అనారోగ్యంతో మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, లచ్చిరెడ్డి గూడెం గ్రామ యువ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించి తనవంతు తక్షణ సహాయంగా 5,000 వేల రూపాయలను వారి భర్త మాలోత్ మిట్టు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా హనుమంత్, అనురాధ, బల్లెల మహిపాల్ రెడ్డి, బండ ఆంజనేయులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజుతో కలిసి ప్రజాసేవా యాత్ర కొనసాగింపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రజాసేవకే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి తమ రాజకీయ ప్రయాణం కొనసాగిస్తామని బీజేపీ బల్మూర్ మండల యువ నేత బత్తుల రాము యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు గువ్వల బాలరాజును అవకాశవాది అని విమర్శిస్తున్నప్పటికీ, ఆయన రాజకీయాల్లోకి రావడానికి ఏకైక ఉద్దేశ్యం ప్రజలకు సేవ చేయడమేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బాలరాజు విద్యార్థి నాయకుడిగా పనిచేయకపోయినా, వ్యాపారం చేస్తూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే ధ్యేయంతో బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని రాము యాదవ్ గుర్తుచేశారు. ఆ తరువాత ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు, దేశం మరియు తెలంగాణ అభ్యున్నతికి కృషి చేయాలన్న దృఢసంకల్పంతో బీజేపీలో చేరారని తెలిపారు. తాము కూడా సాధారణ కార్యకర్తలుగా గువ్వల బాలరాజుతో కలిసి బీజేపీ మార్గదర్శకత్వంలో, పార్టీ పెద్దల సూచనలతో, దేశం, తెలంగాణ రక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తామని రాము యాదవ్ ప్రకటించారు. బీజేపీ పట్ల రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న ఆకర్షణకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గతంలో "గరీబీ హటావో" నినాదం ఇచ్చి, చివరికి దేశాన్ని తాకట్టు పెట్టే విధానాలు అనుసరించిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు ఎలాంటి పోరాటం చేసి, ఎన్నో త్యాగాలు చేశారో, అదే తపన మరియు త్యాగం దేశ రక్షణ కోసం కూడా అవసరమని రాము యాదవ్ పిలుపునిచ్చారు. బీజేపీ బల్మూర్ మండల యువ నేతగా, గువ్వల బాలరాజుతో కలిసి ప్రజల సమస్యలు వింటూ,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని,అభివృద్ధి సేవలతో ప్రజల విశ్వాసం నిలబెట్టుకుంటానని ఆయన హామీ ఇచ్చారు

# నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- పిల్లలు అరోగ్యంగా ఉంటేనే



తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలని మధురానగర్ బస్తీ దావఖాన మెడికల్ ఆఫీసర్ డా.వెంకట్ యాదవ్ అన్నారు. సోమవారం నేరేడ్ మెట్ మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.వెంకట్ యాదవ్ మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత,శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోందని ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారని అలాంటి వారికి వైద్యారోగశాఖ ఆరోగ్య సూచనలు సలహాలు ఇస్తుందని పేర్కొన్నారు. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ, ఆశ వర్కర్లు సరిత,ఝాన్సీ, స్వరూప,జ్యోతి,యాకలక్ష్మి విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# టిఎంజెఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన సిఐ ప్రవీణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోతెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభ పోస్టర్‌ను సోమవారం ధర్మసాగర్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాదిగ జర్నలిస్టులు సంఘటితంగా ముందుకు సాగుతూ వృత్తి పరంగా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిజం సామాజిక బాధ్యత కలిగిన వృత్తి అని,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎంజెఎఫ్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ హన్మకొండ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు పృథ్వీరాజ్, మాథ్యూ, రణధీర్,స్టీఫెన్,చిట్యాల రమేష్,అనిల్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి విరాళాల వెల్లువ

జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 51 వేల విరాళం

జానంపేట, ఆగస్టు 11 (ప్రజాగొంతుక):జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభ సంప్రోక్షణలో భాగంగా జరుగుతున్న అంతర్ ఆలయ అభివృద్ధి పనులకు భక్తుల విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం కీ.శే. మంత సుశీలమ్మ, నాగయ్య (రిటైర్డ్ టీచర్) స్మారకంగా, వారి కుమారుడు మంత మల్లికార్జున్, మనవడు మంత సాయి దత్త కలిసి రూ. 51,000 విరాళాన్ని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుకు అందజేశారు."ఆలయాభివృద్ధిలో భక్తుల భాగస్వామ్యం అభినందనీయం"విరాళాన్ని స్వీకరించిన బక్కని నర్సింలు మాట్లాడుతూ "ఆలయ అభివృద్ధికి ప్రతి భక్తుడు తన వంతు సహకారం అందించడం ఎంతో సంతోషకరం. జానంపేట వెంకటేశ్వర ఆలయం మరింత ఆభరణంగా మారేలా కృషి చేస్తాం" అని తెలిపారు.

# డే జాయ్ వారి ప్రొడక్ట్స్ అద్భుతం

నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:11నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం డే జాయ్ వారి ప్రొడక్ట్స్ చాలా అద్భుతం అని ప్రొడక్ట్స్ లో మనం వాడే టూత్ బ్రష్ ల నుండి మరియు సబ్బులు,వంట నూనె,నొప్పులకు, హెయిర్ షాంపూలు,వరిపైరులకు,మరియు ప్రతి ఒక్క ప్రొడక్ట్స్ మరియు,ఆడవాళ్ళకి సంబంధించిన ప్రతి ఒక ఐటమ్ చాలా అద్భుతంగా ఉన్నాయి?హెల్త్ కేర్, బ్యూటీ కేర్, హోమ్ కేర్, పర్సనల్ కేర్, అగ్రికల్చర్, ప్రొడక్ట్స్ కోసం హాలియాలో షాపు, సాయి ప్రతాప్ నగర్, నియర్ లక్ష్య స్కూల్ సంప్రదించగలరు ప్రొప్రైటర్.భూనగిరి సరోజ, సెల్:93987 55898

# షైన్ హై స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుజాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో పిల్లలందరికి నులిపురుగుల నివారణకు ఆల్బండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది. స్థానిక ఆరోగ్య సిబ్బంది ఏ ఎన్ యం కృష్ణవేణి ఆశ వర్కర్ పద్మ ఈ కార్యక్రమం లో పిల్లలందరికి టాబ్లెట్స్ వేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరం అని పిల్లల్లో ఉదర సమస్యలు తొలగించడానికి సహాయపడుతుందని అన్నారు..ఈ కార్యక్రమం నిర్వహించిన ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మియా ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ మూచివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ మూసివేత నిర్ణయాన్ని రైల్వే అధికారులు ( కేంద్ర ప్రభుత్వం)అధికారులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ సుమారుగా 77 ఏళ్ల చరిత్ర కలిగిన నాగులవంచ రైల్వే స్టేషన్ సుమారుగా 15 గ్రామాల ప్రజలు ఈ స్టేషన్ పైన ఆధారపడి ప్రయాణిస్తున్నారు నాగులవంచ పాతర్లపాడు పొద్దుటూరు రామాపురం సీతంపేట చిన్న మండవ గోవిందపురం లక్ష్మీపురం ఇలా అనేక గ్రామాలు ప్రజలు కొన్ని వేల క్రితం రోడ్డు మార్గం కూడా సరిగా లేని సమయంలో రైలు మార్గం పైనే ఆధారపడి ప్రయాణించేవారు. ఈ గ్రామాల నుండి విద్యార్థులు కాలేజీలకు వెళ్లడానికి రైలు పైనే ఆధారపడి ఉండేవాళ్ళు విజయవాడ భద్రాచలం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లడానికి ఈ స్టేషన్ చాలా ప్రాముఖ్యమైనది. ఈ గ్రామ ప్రాంతాల నుండి ఉపాధి కోసం కూలీలు రైల్లో ప్రయాణించి జీవనోపాధి గడిపేవారు గత కొన్ని సంవత్సరాలుగా ఈ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం స్టేషన్లో టికెట్లు ఇవ్వపోవడంతో ఈ స్టేషన్లో ఎక్కిన ప్రయాణికులు మధిర ఖమ్మం స్టేషన్ లో టికెట్ చెకింగ్ లో ఇబ్బంది పడటంతో ఎవరు కూడా రైలు ఎక్కటానికి ముందుకు రావడం లేదు దయచేసి ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని 10 గ్రామల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ మధిర నియోజవర్గ అధ్యక్షులు శ్యాంసుందర్ పాతర్లపాడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రైల్వే కాలనీ మాజీ సర్పంచ్ పరిటాల ఎల్లమంద చింతకాని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోపూరు నవీన్ ఇతర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సమయస్ఫూర్తితో దొంగలను పట్టుకున్న పోలీసులు



ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 11 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : భద్రత మన చేతుల్లోనే ఉంటుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించడంతో, ఆయన నేడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల వారీగా గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను చాలావరకు నివారించవచ్చని తెలిపారు.ఈనెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాలోని సింగరేణి ఉద్యోగి వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును టూ టౌన్ సీఐ ప్రతాప్ పోలీసు సిబ్బంది చాకచక్యంగా ఛేదించారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటిఐ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులు అనుమానాస్పదంగా మోటార్ సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారు లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరంకు చెందిన నారసాని రమేష్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెంకు చెందిన ఓర్సు కుమార్ అని పోలీసులు గుర్తించారు.వారి వద్ద సోదా చేయగా బంగారు ఆభరణాలు, నగదు లభ్యమయ్యాయి. పోలీసులు వారిని ప్రశ్నించగా, వారు ఈనెల 4వ తేదీన వాకపల్లి వెంకటరమణ ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. నిందితుల వద్ద నుంచి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ. 2,78,000 నగదును రికవరీ చేసినట్లు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన టూ టౌన్ సిఐ ప్రతాప్ ను పోలీసు సిబ్బందిని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అభినందించారు. వారి సమయస్ఫూర్తి, పట్టుదల కారణంగా పోయిన సొమ్మును రికవరీ చేసి, నిందితులను పట్టుకోవడం సాధ్యమైందని ఆయన తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నిజమైన అర్హులకు ఎప్పుడు ఇందిరమ్మ ఇల్లు?



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక తాసిహల్దార్ కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఇళ్ల కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. మొదట స్థానిక బోడపూడి భవన్ నుండి తాసిహల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మధిర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిజమైన అర్హులు తమకు అర్హత ఉన్నప్పటికీ గ్రామాలలో అవినీతి ఇందిరమ్మ కమిటీల రాజకీయ కక్షల వల్ల ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు మొదటి జాబితాలో ఇల్లు ఇస్తామని చెప్పి పొలాలు ఉన్నవారికి ట్రాక్టర్లు కార్లు రెండంతస్తుల బిల్డింగులు ఉన్న వాళ్ళకి కొద్దిమంది పేదవారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు అని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు ఆరోపించారు. మండలంలో పలు గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వాస్తవాలను అధికారులకు తెలియజేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్హులు తాము కూలిపోయే ఇళ్లల్లో ఇంటి పైకప్పు లేని ఇళ్లల్లో అద్దె ఇళ్లల్లో వసతులతో శతమాతమవుతున్నామని తమకు తెలియజేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కొంతమంది నాయకులు డబ్బులు దండుకుంటున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానిక ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వినత పత్రం ద్వారా తెలియజేసిన చర్యలు శూన్యమని అన్నారు. అసలు ఇందిరమ్మ కమిటీలను ప్రజలు ఎన్నుకున్నారా? లేక ప్రభుత్వ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ నా? అధికారులను కీలుబొమ్మలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి అవకాశం ఇచ్చే విధంగా లబ్ధిదారులకు నష్టం జరిగే విధంగా కొద్ది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జేబులు నింపేందుకే ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేశారని విమర్శించారు. గ్రామాల్లో లబ్ధిదారులైన వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా నిద్ర నటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని వాస్తవాల్లోకి వచ్చి అనర్హులకు ఇచ్చిన ఇళ్లను రద్దుచేసి అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ దరఖాస్తులను మధిర తాసిల్దార్ రాంబాబు కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు మంద సైదులు పాపినేని రామనర్సయ్య పడకంటి మురళి తేలప్రోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు షేక్ ఉద్దండు సాహెబ్ గౌరరాజు ధనలక్ష్మి గుండ్లపల్లి రమణ బాజినేని వెంకట నరసయ్య షేక్ మీరా బి దొండపాటి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి కను సన్నల్లో కీలుబొమ్మ
# మోడీ ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ సోమవారం సిపిఐ కార్యాలయం లో ఈనెల 20 22 వరకు మేడ్చల్లో జరిగే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య కార్యకర్తలతో కలిసి విడుదల చేసినాడు అనంతరం వారు మాట్లాడుతూ.ఈ మహాసభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా మాజీ ఎంపీ పాల్గొంటారు. 33 జిల్లాల నుండి 600 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు ఈ మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ వివిధ అంశాలపై తీర్మాణాలు చేయడం జరుగుతుంది అన్ని వర్గాల ప్రజలు మహాసభల విజయవంతానికి సహకరించాలని కోరారు.లడూప్లికేట్ ఓట్ల దొంగ బీజేపీ అని స్పష్టంగా కనబడుతుంది.ఒక వ్యక్తి 4 నుండి 16 ఓట్లు కలిగి ఉండటం మరియు ఇంటి నెంబర్ 0- 000 అని ఉన్న పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం,ఒకే ఇంటి నెంబర్ మీద పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం అంటే దొంగ ఓట్లను బీజేపీ పలు మార్లు అధికారం లోకి రావటానికి సృష్టించారు.ఈ దొంగ ఓట్ల రాజకీయం కేంద్ర ఎన్నిలక కమిషన్ కనుసన్నల్లో జరిగింది అనడంలో అతిశయోక్తి లేదు. ఈ దొంగ ఓట్ల సృష్టికర్తలైన బిజెపి ప్రభుత్వాన్ని భర్తరాఫ్ కు ప్రజలందరూ డిమాండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో , జిల్లా కార్యవర్గ సభ్యులు,ఇప్పకాయల లింగయ్య , జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు నక్క వెంకటస్వామి,కాదండి సాంబయ్య,మామిడి గోపి,ఎగుడ మొండి, పార్టీ ప్రజాసంఘాల నాయకులు గుమాస్ మల్లేష్,దేవానందం కొడగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోనుగొటిలక్ష్మమ్మ
# దశదిన కార్యక్రమంలో.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:మర్రిగూడ మండలం కేంద్రానికి చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు పోనుగోటి రవీందర్ రావు మాతృమూర్తి అయినా పోనుగోటి లక్ష్మమ్మ గారి దశదిన కర్మ, కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఉజ్జిణి యాదగిరిరావు, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు, అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ ,పోనుగోటి దేశ్ముఖ్ ,బిచ్చ నాయక్ తదితరులు రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.



ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి 11 ఆగస్టు 2025. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీల ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ గౌతమ్ ఇందిరమ్మ ఇల్లు
# నమూనా పరిశీలన




ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇల్లు ను తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్ ఐఏఎస్ పరిశీలించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలోని నమూనా ఇల్లు నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన, మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి గురించి ఏఈ సుష్మా నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం మరియు పేమెంట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సిద్ధార్థ్, డిఈ రవీందర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీ ఓ అఫ్జల్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 11 : మెదక్ జిల్లా. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ నిర్వహించిన కార్యక్రమానికి మండల ఎమ్మార్వో కమలాద్రి,ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,ఎంఈఓ బుచ్యా నాయక్, ఎంపీఓ తిరుపతి రెడ్డి,మండల వైద్యాధికారి సాయి సౌమ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. తరగతుల వారిగా విద్యార్థిని,విద్యార్థులకు ఆల్బండ జాల్ మాత్రలు వేయడం జరిగింది. నులి పురుగుల నివారణకు ఆల్బండ జోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సాయి సౌమ్య అన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవండి- ఉత్తమ ఫలితాలు సాధించండి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు11: విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు.అని మండల విద్యాధికారి బుచ్చనాయక్ అన్నారు. సోమవారం రోజు మెదక్ జిల్లా శివంపేట మండలం,పెద్దగొట్టి ముక్కల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె. శ్రీవల్లి 545 మార్కులు 2000 నగదు బహుమతి, జి. పరమేశ్వరి 524 మార్కులు 1500 నగదు బహుమతి, ఎ.అక్షయ 516 మార్కులు 1000 రూపాయల నగదు బహుమతి,జి.భానుశ్రీ 508 మార్కులు,1000 రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు శాలువాలతో సన్మానం చేశారు.అలాగే తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు కూడా ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సుంకరి కృష్ణ విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ స్థాయిలో గ్రామం పేరు నిలబెట్టాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, జిఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్,ఫౌండేషన్ ప్రతినిధులు రవికుమార్ , వంశీ,హరిబాబు,రాజు , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలనదినోత్సవం..

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు11//జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విద్యార్థులకు నులి పురుగుల నివారణకు అల్బండాజోల్ టాబ్లెట్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈకార్యక్రమం చాలా ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంవల్ల పిల్లలలో ఉదర సంబంధిత సమస్యలు తొలగించడానికి సహాయ పడుతుందని అన్నారు.అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ,బి ఆర్ ఎస్ నాయకులు శేఖర్,సత్యం గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ ఛైర్మన్ నయీముద్దీన్,మమ్మద్,సూరారం నర్సింలు, వినయ్,భిక్షపతి,ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 11: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీస్ ఏదుల్లాపూర్ మరియు ఎంపీపీఎస్ గూడూరు ప్రాథమిక పాఠశాలలకు ఎంఈఓ బుచ్యా నాయక్ సమక్షంలో స్పీకర్ అందించడం జరిగింది.ఈ సంధర్భంగా ఎంఈఓ సార్ గారు మాట్లాడుతూ జిఎంఆర్ ఫౌండేషన్ గత సంవత్సరం నుండి శివంపేట మండలంలో అనేక పాఠశాలలకు, సామగ్రి అందించారు అని ఇక ముందు కూడా ఇలానే ఇతర పాఠశాలలకి కూడా వారి సహకారం ఉండాలని కోరడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండ ముందు ముందు ఇంకా సహకారం అందిస్తాం అని తేలిపారు.ఈ కార్యక్రమములో ఆయా పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు వంశీ,మాధురి,మరియు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అరుణ, సురేఖ, రేణుక మాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నులి.పురుగుల నిర్మూలన దినోత్సవం




వలిగొండ ఆగస్టు 11 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవంను నిర్వహించారు పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేశారు.స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగుల నివారణకు ఆల్బండంజోల్ టాబ్లెట్స్ ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ డాక్టర్ సాయి శోభ. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిషిధ ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యేక

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 12 ఆగస్టు 2025

## అంగన్వాడీ సెంటర్లో నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం



గొల్లపల్లి మండలం తిర్మలాపురం గ్రామం ఆగస్టు 11 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సెంటర్లో పిల్లలందరికి నులిపురుగుల నివారణకు ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది. స్థానిక ఆరోగ్య సిబ్బంది యం ఏఱు ఎచ్ పి మౌనిక ఏ ఎన్ యం లక్ష్మి ఆశ మంగ ఉమా ఈ కార్యక్రమం లో పిల్లలందరికి టాబ్లెట్స్ వేశారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం,రక్తహీనత,శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోందని ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారని అలాంటి వారికి వైద్యారోగశాఖ ఆరోగ్య సూచనలు సలహాలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ హరిత లాలూభీ %శ్రీ%మాట్లాడుతు ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## తుమ్మల నరసయ్య 2వ వర్ధంతి వేడుకలు



వలిగొండ ఆగస్టు 11 ప్రజా గొంతుక ప్రతినిధి. వలిగొండ మండల పరిధిలోని అరూర్ నరసాయగూడెం.గ్రామంలో సోమవారం మాజీ ఎంపీపీగా జిల్లా నాయకునిగా గత 40 సంవత్సరాలు రాజకీయ జీవితం కొనసాగించిన గొప్ప పేరున్న నాయకునిగా అరూరు గ్రామ మాజీ సర్పంచ్ గా ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా వివిధ.హోదాలలో పనిచేసిన జిల్లాలో మంచి పేరున్న నాయకుడు కీశే.తుమ్మల నరసయ్య 2వ వర్ధంతి వేడుకలను అరూరు గ్రామంలో తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో తుమ్మల నరసయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, నరసయ్య గూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి, కంకల కిష్టయ్య.మాజీ సర్పంచ్ లు చేమ్మయ్య జినుకల దానయ్య, నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండారు రవికుమార్ సింగిల్ లో డైరెక్టర్ ఆవుల స్వామి బత్తిని సహదేవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, కసిర బోయిన లింగయ్య యాదవ్, తుమ్మల సంతోష్ కుమార్ తుమ్మల శ్రీనివాస్ తుమ్మల నరసయ్య యుఅభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తుమ్మల నరసయ్యకు నివాళులర్పించారు.



## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి



భువనగిరి ఆగస్టు 11 ప్రజా గొంతుక ప్రతినిధి ఓబీసీల సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అవివాదం చేశారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పళ్ళ గోర్ల రాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న.ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలనిఆయన అన్నారు.

## బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంహ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ 2024 కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు మానేపల్లి రామారావు, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లా లో వార్త,ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్ ను అభినదించారు.



## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు:



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, (మునుగోడు): మంత్రి పదవి విషయంలో తనకు హైకమాండ్ హామీ ఇచ్చిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఈ విషయం వాస్తవమేనని ప్రజలకు వివరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. అయితే, మంత్రి పదవి తనకు ముఖ్యంకాదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం అత్యంత ప్రాధాన్యమని, అవినీతి రహిత పాలన అందించాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగాలని ఆశిస్తున్నానని రాజగోపాల్‌రెడ్డి ట్వీట్ చేశారు.



## రేకంపల్లి నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం రేకంపల్లి లో వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు దుగ్గొండి మండల కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీలోకి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ రేకంపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఆదర్శ గ్రామంగా రేకంపల్లి గ్రామన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసామన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి ఇంగోలి రాజేశ్వరరావు మాజీ సర్పంచ్ పొన్నం జనార్ధన్ మండల నాయకులు జంగిలి రవి బొమ్మినేని భరత్ రెడ్డి కోరే రాజేష్ జంగిల్ నగేష్ సుఖినే నాగరాజు సుఖినే శ్రీను తొర్రూర్ రవి కొలుగూరి సుమంత్ ఆసాల ఐలయ్య ఆసాల రవి కానుగుల కోటి రాసపల్లి ప్రతాప్ కొలుగూరి ప్రశాంత్ మంద రమేష్ కాడబోయిన తిరుపతి సోమిడి బిక్షపతి మంద కుమారస్వామి గడ్డం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు సత్తుపల్లి శాసనసభ్యులు గౌరవనీయులు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల రాము సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన రాము కి ప్రత్యేక ధన్యవాదాలు మట్ట రాగమయి కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి



## రక్షాబంధన్ పండుగను ఆహ్లాదకరంగా జరుపుకున్న అక్షర గ్రామర్ స్కూల్ విద్యార్థులు

మహమ్మదాబాద్ ఆగస్టు 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం అక్షరా గ్రామర్ స్కూల్‌లో ఈ రోజు రక్షాబంధన్ పండుగను ఘనంగా, ఆనందంగా నిర్వహించారు. సోదర%–%సోదరీల పవిత్ర బంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు అందమైన రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకుని పరస్పర ప్రేమ, రక్షణకు సంకేతంగా ఈ సంప్రదాయాన్ని కొనసాగించారు. ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ రెడ్డి గారు విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. “ఈ పండుగ కేవలం బంధువులకే కాకుండా, స్నేహం, సౌభ్రాతత్వం, ఐక్యతను పెంపొందించే గొప్ప సందర్భం” అని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలకు భారతీయ సంస్కృతిలోని విలువలను, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. స్కూల్ ప్రాంగణం రంగురంగుల రాఖీలతో, విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజు, ప్రవళిక, సువర్ణ, కృష్ణమ్మ, మనిషా, అస్మిత, కవిత, నాగలక్ష్మి, షాజిదా బేగం, అర్చన, తల్లిదండ్రులు అందరూ కలిసి పండుగను ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని ఆలోచనాత్మక ప్రశ్నలు అడిగి, పండుగ యొక్క లోతైన అర్థాన్ని గ్రహించేలా చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం హేయమైన చర్య

వనపర్తి ఎమ్మెల్యే. మేఘారెడ్డి వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11(ప్రజా గొంతుక):దొంగ ఓట్ల తొలగింపుపై గళమెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బీజేపీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందన్నారు.అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబై తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖండించారు. బిసి వ్యతిరేక పార్టీ అయిన బీజేపీ బీసీ బిల్లుకు కూడా ఇవ్వడం లేదన్నారు.ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని తెలిపారు.ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు.గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు.వచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసం మే వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని అన్నారు.హైడ్రా పై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



3:ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖ చూసుకోవాలి:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బివనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11(ప్రజా గొంతుక ):ఆగస్టు 15న జిల్లాలో నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.స్వాతంత్ర్య వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు ఏర్పాట్లపై బాధ్యతలను అప్పగించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖ చూసుకోవాలని చెప్పారు.స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం బాధ్యతలను ఆర్డీవో కు అప్పగించారు.బారికేడింగ్, సౌండ్ సిస్టం, వేదిక ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. ముఖ్య అతిథి ద్వారా ప్రజలకు ఇచ్చే సందేశానికి సంబంధించి వివరాలను స్పీచ్ కాపీ రూపొందించేందుకు సిపిఓ కు బాధ్యతలను అప్పగించారు.నిరంతర విద్యుత్ సరఫరా,వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో నిర్మలన దినోత్సవం

గండీడ్ ఆగస్టు 11 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గండీడ్ మండలం చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పగిడాల్ బోర్ కృష్ణయ్య మాట్లాడుతూ నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఎదుగుదలకు తోడ్పడతారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న వారు తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలి" అని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తు. వారు ఆరోగ్యంగా, చురుకుగా, విద్యలో ముందంజలో ఉండేందుకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. నేటి బాలలు రేపటి పౌరులు కాబట్టి వారి సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.ఉపాధ్యాయులు, పగిడల్ బోరు కృష్ణయ్య బి మల్లేష్, కే వెంకటయ్య, ఆశ వర్కర్ కావాలి మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.. వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11(ప్రజా గొంతుక): పిల్లలకు శరీరంలో ఏర్పడే నులిపురుగులు రక్తహీనతకు కారణమవుతాయని, కాబట్టి వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు(ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తినడానికి ముందు తర్వాత పరిశుభ్రంగా చేతులను కడుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోకుండా అపరిశుభ్రతతో భోజనం చేస్తే క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని చెప్పారు.అదేవిధంగా, పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలిజిల్లాలో ఎరువుల కొరత లేకుండా ప్రమతంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతకోటలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వకు సంబంధించి బోర్డును పరిశీలించారు.సేల్ రిజిస్టర్ను, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి అవసరమైనంతవరకే రైతులకి యూరియా బస్తాలను విక్రయించాలని, అదనంగా విక్రయించవద్దని సూచించారు.రైతులకు అనుకూలంగా యూరియా నిలువకు సంబంధించిన బోర్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, డిజిసిఒ సుబ్బలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



4:నులిపురుగులపై అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్. ఆదర్శ్ సురభి 5:జిల్లా కేంద్రంలోని పాతకోటలో పర్టీలైజర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్





# ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి


జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాలు నేడు మొత్తం 61 ఫిర్యాదులు స్వీకరణరంగారెడ్డి జిల్లా, ఆగస్టు 11(ప్రజా గొంతుక)ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, డీఆర్ఓ సంగీత ప్రజల సమస్యలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 32, ఇతర శాఖలకు 29 %-% మొత్తం 61 ఫిర్యాదులు నమోదు అయ్యాయి.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి, పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించి, పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండలను కబలిస్తున్న మట్టి మాఫియా అనుమతులు లేని అక్రమ తోలకాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రకృతి సంపద పతనం ప్రభుత్వ ఆదాయానికి గండి పాడైపోతున్న రహదారులు లక్షలలో సంపాదన ముడుపుల ముసుగులో వందలాది వాహనాలుసంబంధిత శాఖ అధికారుల ఉదాసీనతసమాచార హక్కు చట్టం ద్వారా తెలపాలని దరఖాస్తు చేసినసిపిఎం పార్టీ ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావుప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ మైనింగ్ అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అడిగే వారే లేదన్నట్లుగా అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలను మట్టి మాఫియా అక్రమంగా దోచుకుంటున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంబంధిత శాఖ అధికారులు ముడుపుల ముసుగులో చూసి చూడనట్లు ఉదాసీనత కనబరుస్తూ మట్టి మాఫియాకు సహకరిస్తున్నారని అధిక లోడుతో రోడ్లు సర్వ నాశనం చేస్తున్న అక్రమ గ్రావెల్ ముఠాల ఆ టలను అరికట్టే నాథుడే కరువైపోయారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు ఘాటుగా విమర్శించారు. ఎర్రుపాలెం మండల తహసిల్దార్ మన్నే ఉషా శారదకు గ్రావెల్ తోలకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఉన్నాయో కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం వివరించాలని కోరారు. సమాచార హక్కు చట్టం 2025 సెక్షన్ పరిధిలో 6 (1) 7(1) 6(3) 4(4) 2 జె (11) సెక్షన్ల ను అనుసరించి వాటి ప్రకారం పొందుపరిచిన ప్రతి విషయాన్ని ధ్రువీ కరించాలని కోరారు. దరఖాస్తు ద్వారా కోరిన వివరాలు ఎరుపాలెం మండలంలో రెవిన్యూ పరిధిలో కొండలు క్వారీలు,మట్టిగుట్టలు ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ని ఉన్నాయో సమాచారం తెలపాలన్నారు.వాటిని ఉపయోగించుకోవటానికి ఏ గుట్టలకు ఎవరికి ఎంత పరిధిలో మైనింగ్ పరంగా అనుమతులు పొంది ఉన్నారో తెలపాలన్నారు. ప్రస్తుతానికి ప్రతిరోజు వందలాది వాహనాల ద్వారా అక్రమ చేస్తున్నారని, వాహనాలకు ఆర్టీవో శాఖ వారు ఇచ్చిన పరిమితకు మించి ఓవర్ లోడ్ తో మట్టిని తరలిస్తున్నారని వీటి ద్వారా ప్రభుత్వానికి గ్రామపంచాయతీలకి ఎంత ఆదాయం వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరికైనా లీజు పర్మిషన్ ఉన్నట్లయితే గనులు, భూగర్భ,పర్యావరణ శాఖల నిబంధనలకు లోబడి ఎన్ని క్యూబిక్ మీటర్లు విస్తీర్ణంకు అనుమతి కలిగి ఉన్నారో చెప్పాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై ఏ శాఖలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారో ఎన్ని పెనాల్టీలు విధించి ప్రభుత్వానికి ఎంత ఆదాయం సమకూర్చారో సంబంధిత విషయాలన్నిటికీ పూర్తి సమాచారం తెలపాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగ%శీ% బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.







6
RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 12 ఆగస్టు 2025

# ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో. అడ్మిషన్ పొంది

## ఉజ్వల భవిష్యత్తు.నిర్మించుకోవాలి. జిల్లా. కలెక్టర్



ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి . కరుణాకర్.కామారెడ్డి 11 ఆగస్టు 2025. ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశం పొంది ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ విద్యార్థులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మరియు ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అడ్మిషన్ల పెంపు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ఏటీసీలోని నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని ఆయా కోర్సుల ద్వారా యువత త్వరగా ఉపాధిని మరియు ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం అత్యధికంగా ఉన్నందున జిల్లాలోని అధిక మంది విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరేలా విశృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయి అధికారుల సహకారంతో విద్యార్థులకు ఏటిసి కేదార్ల గురించి తెలియజేసి వాటిలో చేరేలా ప్రోత్సహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ/ ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ బిచ్కుంద, తాడ్వాయి మరియు ఎల్లారెడ్డి లో ని ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ లలో వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రారంభమయ్యాయని విద్యార్థులు తేదీ: 06-08-2025 నుండి 28-08-2025 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 గం. ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు మీ యొక్క ఒరిజినల్ పత్రాలతో ఆయా ఐటిఐ. / ఏటిసిలకు హాజరై సిటు పొందగలరని అన్నారు.10 వ తరగతి ఉత్తీర్ణత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, స%శీ%ప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఆడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏ. టి. సి.) లోని " నైపుణ్యాధారిత కోర్సులలో" అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి 1. వర్చ్యువల్ ఎనాలిసిస్ అండ్ దిసిజ్ఞేర్, 2. సి యాన్ సి మేశినింగ్ టెక్నీషియన్ , 03. ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీశియన్, 04. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మనుఫచ్చురింగ్ టెక్నీశియన్ , 05. మనుఫచ్చురింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీశియన్, 06. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యుమెంట్లతో (ఎస్. ఎస్. సి. సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, ఫోటోలు మరియు మరియు నాలుగు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకోని సంబంధిత ఐటిఐలకు నేరుగా హాజరు అయ్యి అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఈ మీటింగులో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ .ప్రభుదాస్, ప్రిన్సిపల్ కన్వీనర్ .ప్రమోద్ తాడ్వాయి ప్రిన్సిపల్ .జి కనకయ్య, ఈ మీటింగ్ కి హాజరు కావడం జరిగింది.

# కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ పుంజల శివశంకర్ గారి 96వ జయంతి ఉత్సవాలు ఘనంగా



ప్రజ గొంతుక ప్రతినిధి:-నారాయణపేట జిల్లా మక్తల్:-హైదరాబాద్లో జరిగిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ పుంజల శివశంకర్ గారి 96వ జయంతి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర ఐటీ %ఁ% పరిశ్రమల శాఖ మంత్రి డా. దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గారు మాట్లాడుతూ శ్రీ పుంజల శివశంకర్ గారు తెలంగాణకు, దేశానికి విశిష్టమైన సేవలు అందించారు. ఆయన రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవ స్ఫూర్తిదాయకం. నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శప్రాయమైనది" అని పేర్కొన్నారు.ఉత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,అభిమానులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నూలి పురుగుల నివారణ కు చర్యలు తీసుకోవాలి. జిల్లా. కలెక్టర్.







ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి 11 ఆగస్టు 2025. నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకు కామారెడ్డి జిల్లాలో అన్ని పాఠశాలల లో మరియు అంగన్వాడీ పాఠశాల లలో, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) లను వేశారు, ఇట్టి నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం దేవునిపల్లిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకుని నులిపురుగుల వల్ల సంభవించు రక్తహీనత, ఆకలిలేమి, మానసిక మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల వంటి వ్యాధుల నుండి దూరంగా ఉండి విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు, ఈరోజు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించుకోని వారు ఈ నెల ఆగస్టు 18 వ తారీఖున వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, రాజు జిల్లా విద్యా శాఖ అధికారి, ప్రభు కిరణ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ,డాక్టర్ విద్యా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి , మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అని ప్రపంచంలో అత్యంత కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగు నీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, రోండీ నరసింహ, బోయ అంకులు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య, ఉబ్బు దర్శన్, దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేద్దాం



బి.కే.ఎం.యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రజా గొంతుక, శంషాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సంఘటితంగా నిరంతర పోరాటం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బి.కే.ఎం.యు) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు.సోమవారం శంషాబాద్లోని అరిజిన్ హోటల్ సమావేశ మందిరంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమితి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ "11 ఏళ్ల మోదీ పాలనలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం ఏం చేయలేదు. దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తూ, వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు" అని విమర్శించారు.అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి, గుడిసెల స్థలాలకు పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి, రూ,12,000 ఇవ్వాలన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చకపోతే ప్రజల విశ్వాసం కోల్పోతారని హెచ్చరించారు.రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ, డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోతె లింగారెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, బుద్ధుల జంగయ్య, సృజన్ కుమార్, యేసయ్య, బాబు ఎస్, లక్ష్మయ్య, బల్గురి నరసింహ, పాండు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎంపీ పి నర్సింలు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు11// హత్నూర మండల మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.నర్సింలు జన్మ దినాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ పట్టణ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ శంకర్ రావు,అంబటి అర్జున్,సురేష్ గౌడ్,అజ్మత్ అలీ, సాజిద్,రమేష్ నాయక్,వెంకటేష్ గౌడ్,శేఖర్ గౌడ్,కృష్ణ,బాబు యాదవ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ఉద్యోగుల సహకారం ముఖ్యం




ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 11/ భద్రాద్రి కొత్తగూడెం : సింగరేణి సంస్థ అభివృద్ధికి, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులందరూ సమష్టిగా కృషి చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు అన్నారు. సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జీఎం షాలెం రాజు మాట్లాడుతూ, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన సమర్థవంతమైన పనితీరును ప్రదర్శించాలని కోరారు. సంస్థలోని మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దానిలో భాగంగా కొత్తగూడెం ఏరియాలో ఆగస్టు 12 నుండి 14 వరకు మరియు ఆగస్టు 16, 18 తేదీలలో అన్ని ఉపరితల, అండర్ గ్రౌండ్ గనుల డిపార్ట్మెంట్లలో ఈ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా సంస్థ ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోవచ్చని, అలాగే నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను వివరించవచ్చని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయడం ద్వారా మాత్రమే సంస్థను ముందుకు తీసుకెళ్లగలమని ఆయన ఉద్బోధించారు.ఈ సమావేశంలో జీఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఎస్.ఓ.టు జీఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏజీఎం (సివిల్) సీహెచ్. రామకృష్ణ, డీజీఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడీ) ఎన్. యోహాన్, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎం. శ్రీ రమేష్, ఎస్.వి.ఆర్. ప్రహ్లద్, ఎం.వి నరసింహారావు, ఇతర అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అనర్హులను తొలగించి అర్హులకు ప్రభుత్వ డబుల్ బెడ్ రూంలు కేటాయించాలి.

ప్రజాగొంతుక. భిక్కనూర్./కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్. అనర్హులను తొలగించి అర్హులకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ కామారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీలు అనర్హులకు ఇల్లు కేటాయించారని అన్నారు ప్రధానంగా బిక్నూర్ మండల కేంద్రంలో జరిగిన ఇండ్ల పంపిణీలో అనర్హులుఉన్నారని అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ అర్హులకు కేటాయించకుండా అనర్హులకు ఇల్లు కేటాయించారని ఈరోజు జిల్లా కలెక్టర్ .సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు స్పందించిన కలెక్టర్ గారు హౌసింగ్ జిల్లా అధికారిని వెంటనే రీ ఎంక్వయిరీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఏ విధంగా జరిగిందో వివరాలు ఇవ్వాలని ఆదేశించారు బిక్నూర్ గ్రామస్తులు అంత ఇండ్లలో ఉంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇళ్ల స్థలాల కోసం ఆందోళన పోరాటాలు కొనసాగించాలని అర్హులకు ఇవ్వకుండా ఇండ్లున్నవారికి ఉద్యోగులకు కేటాయించడం సరైంది కాదన్నారు ప్రస్తుత కామారెడ్డి ఎమ్మెల్యే గారు సైతం అభ్యంతరం తెలిపినట్టు ఆయన గుర్తు చేశారు అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు. నాయకులు రహిమ హైమ ధి ది ది బేగం పుష్ప లక్ష్మి మంజుల భాష లక్ష్మి నజియా తదితరులు పాల్గొన్నారు కొత్త నరసింహులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



# కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 11 (ప్రజాగొంతుక) : నియోజకవర్గంలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ, బృందావనం కాలనీ, పాపిరెడ్డి నగర్, సుదర్శన్ నగర్ కాలనీ, భాగ్య లక్ష్మి నగర్ ఫేస్-2, శిల్పా గార్డెన్స్, వెంకటేశ్వర కాలనీ, సెంట్రల్ పార్క్ ఫేస్ -2, కామ్లెట్ కాలనీ, శ్రీ మారుతీ నగర్, సీఎంసీ లేఔట్, ఇందిరా నగర్ లో రూ. 15 కోట్ల 83 లక్షతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు కల్వర్టు, బాక్స్ డ్రైన్, ఆర్ సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు, కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి, ఓయూ కాలనీ, పార్క్ అవెన్యూ, హనీఫ్ కాలనీ, ప్రేమ్ నగర్ %ూ% బ్లాక్, ప్రేమ్ నగర్ %దీ% బ్లాక్, సిద్దిక్ నగర్, గచ్చిబౌలి ఎంపీపీ పాఠశాల, దుర్గం చెరువు గేట్ వద్ద దర్గా సాయి నగర్, కాలనీలలో రూ. 7 కోట్ల 27 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. అందరూ సహకరిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన ప్రత్యేక పూజలో కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ శివపంచముఖ దేవాలయంలో శ్రావణమాస మహోత్సవం రాజేంద్రనగర్, ఆగస్టు 12 =(ప్రజా గొంతుక): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ శివపంచముఖ దేవాలయంలో సోమవారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాస అష్టోత్తర శతకలాభిషేకం, మహా రుద్రావహనం ఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు “ఇంత మహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆలయ కమిటీకి అభినందనలు. స్వామివారి దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను” అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు లక్ష్మణ్, కుమారస్వామి, పుణ కృష్ణ, సత్యనారాయణ, సురేష్, పి. రవి, బాలరాజ్, శ్రీశైలం, నరేష్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# సమగ్ర మహిళల ఆరోగ్య సేవనే నాకు ముఖ్యం

– డాక్టర్ శ్వేతా ప్రియాంక ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్స అందించడమే లక్ష్యంగా డాక్టర్ శ్వేత ప్రియాంక చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ప్రియాంక హాస్పిటల్ ని మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రియాంక ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ శ్వేతా ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గత 5 సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని తెలిపారు. ఈరోజు చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని, ఇది ప్రజలు గమనించగలరని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణ వ్యాప్తంగా త్రీడీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు మరియు నిపుణులైన వైద్య సిబ్బంది ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా చూస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక వారం పాటు ఉచిత ఓపిని చూడడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ చౌటుప్పల్ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ శ్వేతా ప్రియాంక – సుధీర్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.






# సీఎం రిలీఫ్ ఫండు చెక్కులు అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్లచిన్నారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 ( ప్రజా గొంతుక) పెద్దమందడి మండల పరిధిలోని దోడగుంటపల్లి గ్రామానికి చెందిన రాసాని బాలకృష్ణ వైఫ్ ఆఫ్ వెంకటయ్య కి గతంలో అనారోగ్య కారణంగాసీఎం రిలీఫ్ ఫండ్ చెక్ 9000 రూపాయలు రావడం జరిగిందిచెక్కును రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి బాలకృష్ణమ్మ కుమారుడైన ఆంజనేయులు కి అందించడం జరిగింది గ్రామ కాంగ్రెస్ నాయకులు గుని వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న దొడగుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుపనీ వెంకటేష్ పాల్గొన్నారు.... ఫోటో రైటర్ ఫ్: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన చిన్నారెడ్డి



# మెప్మా బాధ్యతలు స్వీకరించిన

మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పీలుప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :నూతనంగా పిడి మెప్మా గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్, హనుమంత రెడ్డిని సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఆర్ పి యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా సిబ్బంది ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలో ఆర్పీల సమస్యలను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోనె విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర....

ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరించాలి : వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 11 (ప్రజాగొంతుక) : దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశం కోసం పోరాడిన, పోరాడుతున్న వారిని సన్మానించుకుందామని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. అన్ని డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆగస్టు 10 నుండి 15 వరకు “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమాన్ని జాతీయోత్సాహంతో నిర్వహించాలని కార్యకర్తలకు సూచిస్తూ తాను స్వయంగా కూడా పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, మనీ భూషణ్, నాగుల గౌడ్, ఎల్లేష్, రాధాకృష్ణ, రామరాజు, కేశవులు, స్రవంతి, పద్మ, సరోజ, ఆంజనేయులు, అరవింద్, కిషోర్, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 12 ఆగస్టు 2025




# డాక్టర్లపై దాడులు అసహ్యం డాక్టర్ రామ్ రాజ్

శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ ఘటనపై వైద్యుల ఆగ్రహ ర్యాలీ ప్రభుత్వం తక్షణం రక్షణ కల్పించాలి %–% డిమాండ్ ప్రజా గొంతుక/ శంషాబాద్:ప్రాణాలు కాపాడే దేవదూతలైన డాక్టర్లపై దాడులు చేయడం హేయమైన చర్య అని లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ తీవ్రంగా ఖండించారు. శనివారం రాత్రి ఆసుపత్రి సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా సిబ్బందిపై దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేసిన ఘటన వైద్య వర్గాల్లో ఆగ్రహం రేపింది.ఈ దాడికి నిరసనగా డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఐఎంఏ మద్దతుతో, లిమ్స్ హాస్పిటల్ నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. "వీ వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేశారు.మీడియాతో మాట్లాడిన డాక్టర్ రామ్ రాజ్ %–% "తీవ్ర స్థితిలో వచ్చిన రోగి చికిత్స సమయంలో అనుకోని పరిణామంతో మరణించాడు. దీన్ని నిర్లక్ష్యమని ముద్ర వేసి, వైద్యులపై దాడి చేయడం అన్యాయం. ఏ డాక్టర్ అయినా రోగిని కాపాడడమే ధ్యేయం, కావాలని ఎవరూ నష్టం చేయరు" అని స్పష్టం చేశారు.రాజకీయ బలం, ఒత్తిడి ఆధారంగా ఇలాంటి దాడులు చేయడం వైద్య రంగానికి ముప్పు అని హెచ్చరించిన ఆయన %–% "డాక్టర్లకు రక్షణ లేకపోతే, కొత్త రోగులను కూడా చూడటానికి వెనుకడతారు" అని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్లపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, వైద్య సిబ్బందిని రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొని సంఘీభావం తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో ఆత్మభిమనాం సంపుకొని మంత్రి పదవులు అనుభవిస్తున్న బి సి నాయకులు

ప్రజ గొంతుక ప్రతినిధి:–మక్తల్:–సోమవారం ఉదయం మక్తల్ అసెంబ్లీ బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం లో బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించాడం జరిగింది ఈ కార్యక్రమం లో కె వి నరసింహ మాట్లాడుతూ నేడు మనం సిగ్గుతో తల దించుకోవాలి ఒక బి సి మంత్రి కూడా రెడ్డిలకు భయపడుతూ బతుకుతున్నాం అంటే మనం ఎక్కడ ఉన్నాం అర్థము చేయనుకోవాలి స్వతంత్ర వచ్చి 80 వసంతాలు అయితున్న ఉన్నంత వర్గాలు పదవులు అనుభవిస్తున్నారు అందులో ఒక్కరో ఇద్దరో మంత్రి స్థానాలలో ఉంటే దాన్ని కూడా వొర్చుకొని వర్గాలు మనకు నిదర్శనం దర్శనమిస్తున్నాయి మంత్రి గారి కుర్చీ కూడా లక్కోవడం అంటే ఏ పార్టీలో ఏ ప్రభుత్వలలో కూడా బి సి స్థానం ఏమిటో మనం అర్థము చేసుకోవాలి ఇప్పుడు ఇంత నీచనికి దిగజారి ఎందుకు బతుకుతున్నారు నేటికైనా బీసీ లు కల్లు తెరవాలి లేని పక్షంలో ఏ ఒక్క బి సి బిడ్డలను ఎదగనివ్వకుండా తొక్కుతున్నారు బి సి లకు ఎదో ఒక రకంగా ఆత్మబిమానాన్ని మనకు తెలువకుండానే వెనకకు నెట్టేస్తున్నారు ఈ విదంగా మంత్రి గారి కుర్చీ పై రెడ్డి కూర్చుని బీసీ బిడ్డలను అవమాన పరచిన నాయకులను మేం కండి స్తున్నాం అవమాన పరచిన రెడ్డి నాయకుడు మీడియా సమక్షంలో బీసీ మంత్రికి క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో......... జరుగుతుంది ఈ కార్యక్రమం లో మీడియా మక్తల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పరుశురాం మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ రమేష్ నర్సిములు అంజప్ప తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్,షూస్ పంపిణీ. పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆపన్న హస్తం.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:11::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, సలాకపూర్ గ్రామంలో, జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుకుంటున్నటువంటి, దాదాపు 65 మంది విద్యార్థిని విద్యార్థులకు, పూర్వ విద్యార్థుల సహకారంతో సోమవారం నాడు వారికి సుమారు 50,000 (యాబై వేల రూపాయల విలువగల) స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు షూస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బియ్య రమేష్ మాట్లాడుతూ, అనగానే కాదనకుండా ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మా పూర్వ విద్యార్థుల నెట్వర్క్ తో పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందజేస్తూ కృషి చేస్తామన్నారు. మా గత పాఠశాలకు ఆర్థిక సహాయం చెయ్యడంలో, సమయాన్ని కేటాయించడంలో, మరియు నైపుణ్యాలను అందించడంలో ఎల్లవేళలా ప్రతీ కార్యక్రమాలలో ముందుంటామన్నారు. మరియు ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారని, వారిని అనుసరించి మీరు అదే స్థాయికి చేరుకోవాలని, అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, మరియు మన సలాకపూర్ గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మ షౌకత్ మాట్లాడుతూ, విద్యార్థుల సద్భావన పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, పూర్వ విద్యార్థుల ఔదార్యం ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఉర్సు ఉత్సవాలకు 2 క్వింటాల బియ్యం అందజేసిన సమ్మిగౌడ్ చిలువేరు

ప్రజాగొంతుక/ కేసముద్రం /ఆగస్టు /11 కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు లు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్



అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ. సెర్ప్ఆధ్వర్యంలోసామాజిక చేకూర్పు

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి 11 ఆగస్టు 2025.సోమవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు– నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల (%జూ్ఖ%) సంఘాలు మరియు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపైన శిక్షణ కార్యక్రమము




కళాభవన్ కామారెడ్డి నందు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అశిష్ సంఘ్వాన్ రావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో హాజరైనటువంటి 22 మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మరియు గ్రామ సంఘాల క్లస్టర్ కోఆర్డినేటర్లను మండల సమాఖ్య ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన సంఘాలలో చేరినటువంటి నాలుగు రకాలు మొదటిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు సంఘాల్లో చేరకుండా మిగిలిపోయిన పేద మహిళలను అందరిని సంఘాలలో చేర్పించాలని చెప్పడం జరిగింది అలాగే 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలను వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది మరియు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు వయసు ఉన్న కిశోర బాలికలకు కిషోర్ బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని చూపించడం జరిగింది అలాగే విభిన్న ప్రతిభవంతుల సంఘాలు తయారు చేయాలని సూచించడం జరిగింది కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందేటువంటి లబ్ధిని మరియు లాభాలను వారికి తెలియజేసి సంఘాలుగా తయారు చేయాలని దీని ద్వారా వారి ఆర్థిక మరియు సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని అందరి ఏ . పి.ఎం.లకు సీసీలకు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (%వాదీ%) చందర్ నాయక్, గ్రామీణ పేదరిక నిర్మూలన డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, డీపీఎం . శ్రీనివాస్, సాయిలు, . సురేష్, శోభ, . రాజయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# కోకాపేట సరస్సు పునరుద్ధరణకు బాటలు వనమహోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో వేగంగా పనులు సరస్సు అందాల్ని మరల రాబట్టే ప్రయత్నం రాజేంద్రనగర్ (ప్రజా గొంతుక) నార్సింగి పరిధిలోని కోకాపేట సరస్సు పునరుద్ధరణ కోసం హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో, ధ్రువంష్ సంస్థ%–%జెమిని ఫ్రీడమ్ ఆయిల్ భాగస్వామ్యంతో నిర్వహించిన వనమహోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



పాల్గొన్నారు.పునరుద్ధరణలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పాక్షిక పూడికతీత, మొక్కల నాటకం, సోలార్ కెమెరాలు, గేట్లు, సెక్యూరిటీ గార్డు కంటైనర్లు, ఫ్లోటింగ్ ఎరేటర్లు, ట్రీట్మెంట్ వెట్ల్యాండ్స్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పనులు నీటిపారుదల శాఖ సలహాలు, హెచ్ఎండిఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మొక్కలు నాటి, సరస్సు పునరుద్ధరణకు అవసరమైన సలహాలు, మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, గండిపేట్ మండల్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత ముంగి జైపాల్ రెడ్డి, ధ్రువంష్%–%ఫ్రీడమ్ ఆయిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# రాజేంద్రనగర్ నార్మ్‌లో 115వ ఫోకర్స్ ప్రారంభం

వ్యవసాయ పరిశోధన సేవల కొత్త శాస్త్రవేత్తలకు శిక్షణదేశ వ్యవసాయ సవాళ్లకు సిద్ధం చేయడం లక్ష్యం ప్రజా గొంతుక.రాజేంద్రనగర్,ఐసీఎఆర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్)లో 115వ ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ (ఫోకర్స్) ఆగస్టు 11న ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ఎంపికైన 108 మంది ప్రొబేషనరీ శాస్త్రవేత్తలు ‌ వీరిలో 73 మంది పురుషులు, 35 మంది మహిళలు ‌ ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. వీరు 22 రాష్ట్రాలకు చెందిన 35 విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ముఖ్య అతిథిగా డాక్టర్ చబిలేంద్ర రౌల్ (కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ సభ్యుడు, మాజీ ఐసీఎఆర్ కార్యదర్శి) పాల్గొని, 1960ల ఆహార కొరత నుండి నేటి స్వయం సమృద్ధి వరకు భారత వ్యవసాయ ప్రయాణాన్ని వివరించారు. నాణ్యత, సహజ వనరుల పరిరక్షణ, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.గౌరవ అతిథి డాక్టర్ జోయ్‌క్రుష్ణ జెనా (ఐసిఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్) ఆధునిక వ్యవసాయ వ్యవస్థలోని అవకాశాలు, సవాళ్లపై దృష్టి సారించాలని సూచించారు. మరో గౌరవ అతిథి అరుణ్ తివారీ (మిస్సైల్ సైంటిస్ట్, రచయిత) శాస్త్రవేత్తలను దేశ వనరులలో అత్యంత విలువైనవారిగా అభివర్ణిస్తూ, అంకితభావం, ఆవిష్కరణ, పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు.నార్మ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ఐసీఎఆర్లో జరుగుతున్న ప్రభావవంతమైన పరిశోధనలను వివరించారు. కోర్సు సమన్వయకర్త డాక్టర్ డి. దామోదర్ రెడ్డి ఫోకర్స్ ప్రాముఖ్యతను, నార్మ పాత్రను వివరించి స్వాగతం పలికారు. డాక్టర్ ఎం. రమేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికపై ప్రేమ పేరుతో శారీరక దాడి నిందితుడిపై పోక్సో కేసు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం లో మైనర్ బాలికపై శారీరక దాడి జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఆదివారం రాత్రి బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన జోగు ప్రవీణ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తన కుమార్తెను శారీరకంగా వాడుకున్నాడని పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, రేప్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించామని సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.




# రేబర్తి గ్రామం ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ,మాత్రల పంపిణీ.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:11:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకీ చంద్ర బాను అధ్యక్షతన వైద్య బృందం పర్యవేక్షణలో సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర భాను మాట్లాడుతు, ఆరోగ్యమే



మహాభాగ్యం అనే సూక్తిని అనుసరించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పాఠశాలలో విద్యను సరైన విధంగా స్వీకరిస్తారని తెలియజేశారు. నులిపురుగుల దినోత్సవం గా కడుపులో ఉన్నటువంటి నులిపురుగుల నిర్మూలన చేయాలంటే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆల్బెండ జోల్ ట్యాబ్లెట్లను వాడి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాల్సిందిగా విద్యార్థులు బలహీనంగా ఉండడం రక్తహీనత కలిగి ఉండడం ఏ పని చేసిన తొందరగా నిరసన చెందడం మరియు విరోచనాల నుండి కాపాడుకోవచ్చునని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. అదేవిధంగా కార్యక్రమం లో బాగంగా, వైద్య బృందం మాలహోత్రి దేవి మాట్లాడుతు, శరీరంలో నులిపురుగులు ఉండడం వలన జ్ఞాపకశక్తి తగ్గుతుందని, జీర్ణ వ్యవస్థలో లోపాలు అజీర్తి, కడుపునొప్పి,అలసటగా ఉంటుందని తెలియజేశారు. అందువలన వారు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేసుకోవడం ద్వారా ఇతువంటి అనారోగ్యకరమైన అంశాలను నిర్మూలించుకొవాలని తెలియజేశారు. ఇలాంటి ట్యాబ్లెట్ ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష,సంపత్ కుమార్,చంద్రారెడ్డి,రవి,నర్సింలు,మల్లేశం,శ్రీనివాస్ రెడ్డి, రఫత్,ప్రశాంత్,నసీరుద్దీన్,తిరుమలేష్, మరియు వైద్య సిబ్బంది బి కవిత,కనక లక్ష్మీ జి యశోద మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల మండలం దేవలమ్మ నాగారం లో శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేవాలయ నూతన చైర్మన్ గా పన్నాల రాజురెడ్డి ఎన్నిక కావడం మంచి పరిణామమని యువకుడు సాధించాలనే తపన కలిగిన చురుకైనా వ్యక్తి పన్నాల రాజురెడ్డి అని అన్నారు.రాజురెడ్డి కి మాయొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయాన్ని తెలియజేసారు.మునుగోడు అభివృద్ధి ప్రధాత మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల మా సహకారం ఉంటుందని తెలిపారు.నూతన పాలకవర్గ సభ్యులను ఎండోమెంట్ అధికారి శ్రీలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు,దేవాలయ చైర్మన్ గా ఎన్నికైనపన్నాల రాజురెడ్డిని మరియు పాలకవర్గ సభ్యులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అభినందించి, దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని పాలక మండలి వారిని కోరారు,

# ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన పూర్తి చేయాలి





ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 11) పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# చుక్కేస్తే. చుక్కలే

## సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 11 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం నిన్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను కోర్టులో హాజరు పరచడంతో ధర్మపురి మేజిస్ట్రేట్ యేగి జానకి హాజీపూర్ మండలానికి చెందిన కరుకూరి శ్రావణ్ కుమార్ కు ఐదు రోజుల జైలు శిక్షధర్మపురి మండలం గాదెపల్లి గ్రామానికి చెందిన వెలుగు ప్రేమసాగర్ కు రెండు రోజుల జైలు శిక్షధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన సాయిని తిరుపతి కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.ఈ సందర్భంగా సాబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్, కుమార్ మాట్లాడుతూ ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది





# రూఫ్ టఫ్ విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాట్లకు ప్రభుత్వ సంస్థల వివరాలను సేకరించాలి.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి 11 ఆగస్టు 2025. రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు తదితర అన్ని ప్రభుత్వ ఆస్తుల వివరాలను వెంటనే తెలియజేయాలని విద్యుత్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో విద్యుత్ మరియు రెడ్కో శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, ఆస్పత్రులు, అంగన్వాడీ భవనాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో గల ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, ఆస్పత్రులు, అంగన్వాడీలను మండల స్థాయిలో ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈలు మండలంలో గల అన్ని ప్రభుత్వ ఆస్తులను సందర్శించి ఆయా సంస్థల భవనాలపై ఎండ పడే ప్రాంతాలను జాగ్రత్తగా కొలిచి వాటి వివరాలను సేకరించాలని, అదేవిధంగా ఆయా కార్యాలయాలు సంస్థలలో విద్యుత్ వినియోగం వివరాలను సేకరించి త్వరగా అందించాలని విద్యుత్ ఎస్ఈ శివకుమార్ ను ఆదేశించారు.

# హర్ ఘర్ బిజెపి మహా సంపర్క్ అభియాన్

## రామంజపూర్, తాండకవేలిగూడలో ఇంటింటా ప్రచారం

శంషాబాద్, ఆగస్టు 11:ప్రజా గొంతుకహర్ ఘర్ బిజెపి %-% మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రామంజపూర్, తాండకవేలిగూడ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో శంషాబాద్ మండల ప్రభరి మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కోమల ప్రకాష్, పుంజల మహేష్, శ్రీశైలం, రాజేందర్ రెడ్డి, బిజెపి యువమోర్చా శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శులు నర్సింగ్ ముదిరాజ్, సాయి యాదవ్, యువమోర్చా రంగారెడ్డి జిల్లా సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, బాలు జి, రాఘవేందర్ యాదవ్, మేకల రాజు, మేకల కుమార్, శివ చారి తదితరులు పాల్గొన్నరు.




# పేకాట రాయుళ్ల అట కట్టిస్తున్న మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడిపోలీసుల అదుపులో 6 గురు 1,73,720 రూపాయలు స్వాదీనం ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 11 )జిల్లా ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీ ఎస్ గారి ఆదేశాల మేరకు నిజాంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 6 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 1,73,720/-రూపాయలు, 6 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని నిజాంపేట్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.నిందితుల వివరాలు1) శ్రీకాంత్ %ం/శీ% తిరుపత్తయ్య 2) చిట్యాల రాజు %ం/శీ% నర్సయ్య 3)గోపతి పెంటయ్య %ం/శీ% నాగయ్య 4)కాషామైన రాజయ్య 5)జీడిపల్లి నాగరాజు గౌడ్ %ం/శీ% రామస్వామి 6)చంద్రం %ం/శీ% ఎల్లయ్య.

# మధిర పట్టణ 17వ వార్డులో ఘనంగా యన్.టి.ఆర్. విగ్రహావిష్కరణ











ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బిసిలకు రాజ్యాధికారాన్ని ప్రసాదించి, మహిళలకు ఆస్తి హక్కును కల్పించిన నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని ఆయన విగ్రహాలు వాడవాడలా నెలకొల్పాలని ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. "ప్రజలే దేవుళ్లు-ప్రజాస్వామ్యమే దేవాలయం" అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే యన్.టి.ఆర్ అధికారంలో వున్నా ప్రతిపక్షంలో వున్నా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల సంక్షేమానికి చివరివరకూ కృషిచేసిన మహనీయుడని డాక్టర్ రామనాథం కొనియాడారు. మధిర పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్ వితరణతో 17వ వార్డులో నెలకొల్పిన యన్.టి.ఆర్. విగ్రహాన్ని డాక్టర్ రామనాథం ఆవిష్కరించారు. అనంతరం మధిర పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ సముద్రంలో వృధాగా కలిసిపోయే నీటిని తెలంగాణకు ఎటువంటి నష్టం లేకుండా రాయలసీమ కరువు ప్రాంతం సాగుకు ఉపయోగపడే వుద్దేశంతో నిర్మాణం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు ను రాజకీయ దురుద్దేశంతో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు.ప్రస్తుతం తెలంగాణలో బలం పుంజుకుంటున్న టిడిపి ని దెబ్బతీయడానికే బనకచర్ల ప్రాజెక్టు పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు . తెలుగుదేశం పార్టీ పై మా నాయకుడు చంద్రబాబు పై అవాకులు చెవాకులు పేలిన నాయకుడు ఫాంహౌస్ జీవితం గడుపుతున్నారని, దీనిని గుర్తించి ఇతర పార్టీ నాయకులు టిడిపి తో ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని, లేకపోతే కాలమే సమాధానం చెబుతుందని హితవుపలికారు.రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు రాష్ట్ర ఐటిడిపి నాయకుడు వేమూరి సునీల్ రాష్ట్ర తెలుగుయువత బాధ్యులు యలమంచిలి శివ బోనకల్ ఎర్రుపాలెం మధిర రూరల్ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ దోమందుల సామేలు మార్నీడి పుల్లారావు పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు నాయకులు వంగాల రామకోటి, కోనేరు రాణి వంకాలపాటి వెంకట నాగేశ్వరరావు వీరమాచినేని నాగసులోచన రావి కోటేశ్వరరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.అంతకుముందు పార్టీ కార్యాలయం నుండి టిడిపి జండాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 12వ వార్డు యస్.సి. కాలనీలో చటారి నాగేంద్ర, వారి సోదరులు నిర్మాణం చేసిన టిడిపి దిమ్మె ను మల్లాది హనుమంతరావు ప్రారంభించి పార్టీ జండావిష్కరణ చేసారు. 12, 13 వార్డుల్లో కూడా టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు జండావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు గద్దల ప్రకాశరావు మేడా వెంకటేశ్వరరావు ములకలపల్లి వినయ్ అనుమోలు సతీష్ పాశం రామనాథం మైనేడి జగన్మోహన్ రావు యడవల్లి నాగభూషణం వాసిరెడ్డి ఉపేంద్ర, మైనేని రవి జమ్ముల కోటేశ్వరరావు వేముల వెంకటేశ్వర్లు అంగడాల గోపి, పార్వతి, మన్నేపల్లి రత్నకుమారి గడ్డం మల్లికార్జునరావు దేవభక్తుని వెంకట్ చిన్నం స్వామి వాసిరెడ్డి ఈశ్వర్ వెలివల శ్రీనివాసరావు కర్నాటి వీరభద్రరావు పత్తిపాటి కృష్ణారావు జంగాల మధు వంకాయలపాటి అయ్యవార్లయ్య, వేల్పుల కొండ ఇటికల చంద్రమౌళి బోణాల ప్రసాద్ గద్దల సుందరరావు గద్దల ఆనందరావు గద్దల నరసింహారావు నాగులంచ శ్రీనివాసరావు వీరమాచినేని అశోక్ మట్టూరి దుర్గాప్రసాద్ యస్.కె.జానీ తిరుపతి కృష్ణమూర్తి వీరవల్లి కోటేశ్వరరావు, కేశవపట్నం రామయ్య ఉప్పుటూరు శ్రీను వినుకొండ కృష్ణమూర్తి కోనంగి సాయిబాబు రహీమ్ గుడిద కృష్ణ మల్నీడి పురుషోత్తమరావు పాల్గొన్నారు.

# గొర్రె వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని పుట్టినరోజు వేడుకలు.

శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు, సునీత లక్ష్మారెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు11:మెదక్ జిల్లా.శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,నర్సాపూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి , తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగయ్యగారి రాజీ రెడ్డి,మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 12 ఆగస్టు 2025



## 5000 రూపాయల సాయం

కద్తాల్, ఆగస్టు 11:ప్రజా గొంతుకకద్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన చన్న మోని యశోద అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి యశోద కుటుంబ సభ్యులను పరామర్శించారు.తరువాత రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యశోద కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా "యశోద ఆత్మకు శాంతి చేకూరాలి" అని ప్రార్థించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్, ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ భారతమ్మ, విట్టలయ్య, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, పవన్, నాయకులు రామ్ రెడ్డి, కృష్ణయ్య, రమేష్, డాక్టర్ శ్రీను, పారేశా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి.....

(నల్గొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 11 క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయనిజిల్లా ప్రధానజడ్జి ఎం నాగరాజు అన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ నల్లగొండ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా న్యాయవాదులకు సోమవారం మేకల అభినవ్ స్టేడియంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం బిజీగా ఉండే న్యాయవాదులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా క్యారమ్స్ చెస్ క్రికెట్,కబడ్డీ, వాలీబాల్,ఇండోర్ ఔట్డోర్ క్రీడా పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జిలు మొదటి అదనపు జిల్లా జడ్జి సంపూర్ణ ఆనంద్, కార్యదర్శి మంద నగేష్, కోశాధికారి బరిగల నగేష్,జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీరబాబు న్యాయవాదులు ,న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు

## నులిపురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమం.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:11::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మద్దూరు మండల వైద్య



బృందం చేత నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్ మోహిద్దీన్ మాట్లాడుతూ, అర్హులైన పిల్లలకు నోటి మాత్రలను అందించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ, చికిత్స తీసుకుంటున్న వారికి మాత్రం నోటి మాత్రలు ఇవ్వకూడదని చెప్పారు. కొందరి ఆరోగ్య స్థితిని బట్టి పిల్లలకు మాప్ డే రోజున అందించాలని సూచించారు. ఆరుబయట చేతులు కడుక్కోండా ఆహారం తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, అపరిశుభ్ర పరిసరాలతో నులిపురుగులు సంక్రయిస్తాయన్నారు. నులిపురుగుల ప్రభావంతో పిల్లలు రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, విరేచనాలు బరువు తగ్గడం గ్రహించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వరదరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, సి.ఆర్.పి లు మద్దూరు వైద్య బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో పథకాలు సాధించన నల్గొండ విద్యార్థులు.



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :11ఈ నెల 7,8 తేదీల్లో ఆదిలాబాద్ లోని రత్న గార్డెన్ లో నిర్వయించిన 6 వ రాష్ట్ర స్థాయి యోగసన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సిల్వర్ మరియు బ్రోంజ్ మెడల్ సాధించారు, సీనియర్ మెన్ కేటగిరీ లో శివమని కి బ్రోంజ్ మెడల్,సీనియర్ విమెన్ కేటగిరీ లో శివాని కి సిల్వర్ మెడల్,ప్రతిష్ట కి బ్రోంజ్ మెడల్ సాధించారు



# నులి పురుగులను నిర్మూలిద్దాం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల బాలికల ఉన్నత పాఠశాలలో కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం పిల్లలనుంచి 19 సంవత్సరాల పిల్లల వరకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని అన్నారు.ఉమ్మడి కుల్కచర్ల మండలంలోని అంగన్వాడీ స్కూళు ,,ప్రభుత్వ, ప్రైవేటు,పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, కళాశాలలలో మాత్రలు మింగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.పీహెచ్ సి సిబ్బంది అయిన ఆశ కార్యకర్తలకు నర్సులకు,హెల్త్ అసిస్టెంట్స్ కు,సూపర్వైజర్స్ కు తదితర సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.1నుండి 2సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర వేయడం జరుగుతుంది.మధ్యాహ్నం భోజనం చేసిన అరగంటకు మాత్ర వేయాలని తెలిపారు.ఎవరికైనా మాత్ర వేసుకున్న తరువాత వాంతికి రావడం కానీ కళ్ళు తిరిగి పడిపోవడం కానీ కడునొప్పి రావడం లాంటివి జరిగితే వెంటనే 108 కు ఫోన్ చేసి కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని తెలిపారు.ఆల్బెండజోల్ మాత్ర వేయడం ద్వారా పిల్లల్లో చదువుపట్ల చురుకుదనంతో పాటు ఏకాగ్రత పెరడం,బుద్ది మాంధ్యం తగ్గడం,శరీరంలోని నులిపురుగులు చనిపోయి పిల్లలు రక్తహీనత నుండి బయటపడటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన కనకం మొగులయ్య,డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ ఆంజనేయులు,ఎంపీడీఓ రామకృష్ణ, విద్యాధికారి హబీబ్, స్థానిక హెడ్ మాస్టర్ చందర్,దిశా కమిటీ అడ్వైజర్ జానకి రామ్,బీజేపీ కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్,బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వేకంటేశ్,జోగు వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ ఆనందం,జామిని సురేష్ ,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, జంగమ్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎంజెఎఫ్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ఈ నెల 12న (నేడు) హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ %-% మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంఘ బలపాటుకు ఈ మహాసభ కీలకమని తెలిపారు. జర్నలిస్టుల వృత్తి సమస్యలు, మాదిగ కమ్యూనిటీ హక్కుల సాధన కోసం టిఎంజెఎఫ్ నిరంతర కృషి చేస్తుందని రాజేష్ పేర్కొన్నారు.సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా ఈ మహాసభ చారిత్రాత్మక నిర్ణయాలకు వేదిక అవుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రతి సభ్యుడు,మద్దతుదారుడు చురుకుగా పాల్గొని మహాసభ విజయవంతం చేయాలని, తద్వారా సంఘ బలం మరింత విస్తరించాలనే పిలుపునిచ్చారు.

## జిల్లా ఏరియా హాస్పిటల్ సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి ఆగస్టు 11 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా ఏరియా వైద్యశాలను సందర్శించారు ఆస్పత్రిలో మెడికల్ కాలేజీ గా అభివృద్ధి చెందుతుందని అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు చూడాలని ఆస్పత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు పనుల్లో నాణ్యత లోపం ఉంటే సహించేది లేదని ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లపై ఉందని ఆయన అన్నారు

## నామకరణ మహెూత్సవ కార్యక్రమంలో హాజరైన...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా గొంతుక ):గద్వాల జిల్లా కేంద్రలోని హరిత హెూటల్ జరిగిన నామకరణ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలిని దీవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేష్ కమ్మరిరాము వడ్డేకృష్ణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రెండు గ్రామల మధ్య సరిహద్దు వివాదం

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం రామన్నపేట గ్రామ పరిధిలోని రామన్నపేట సర్వే నెంబర్లో నూతనంగా నిర్ణయం కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ నిర్మించి రామన్నపేట అని బోర్డు ఏర్పాటు చేశారని .అయితే నూకపల్లి గ్రామస్తులు ఈ భూమి నూకపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉందని హాల్ఏ ముందు బైఠయించారని రామన్నపేట గ్రామస్తులు మాట్లాడుతూ ఏ గ్రామ పంచాయతీ నుంచి అయితే పర్మిషన్ తీసుకున్నారు ఆ గ్రామ పంచాయతీ పేరుని బోర్డుపై ప్రదర్శించగా దానికి వ్యతిరేకంగా కొంతమంది నూకపల్లి గ్రామస్తులు వెళ్లి ఇక్కడ రామన్నపేట బోర్డు ఉండకూడదు ఇది నూకపల్లి సరిహద్దు అని చెప్పి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి అదేవిధంగా మహామార్ట్ కు మరియు డాక్టర్ వి ఆర్ కే కాలేజీలో కూడా రామన్నపేట కు సంబంధించిన పేరు ఉండకూడదని వాళ్లని కూడా హెచ్చరించిన కారణంగా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా ప్రజవానిలో గౌరవ జాయింట్ కలెక్టర్ కి మరియు జిల్లా ఎస్పీకి వినతి పత్రం సమర్పించడం జరిగింది, దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని కులసంఘాల నాయకులు మరియు గ్రామస్తులు, మహిళలు దాదాపు 300 మంది పాల్గొనడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులు పన్నాల మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి గడ్డం మల్లారెడ్డి నేరెళ్ల సతీష్ రెడ్డి, పోచమ్మల్ల ప్రవీణ్, అజారుద్దీన్, హెూలీ మహమ్మద్, కోరుట్ల మురళి, నరసింహారెడ్డి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసిరిజర్వేషన్ బిల్లును 42శాతం

### అడ్డుకున్న బిజెపి కి పుట్టగతులు ఉండవు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం :




ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుని అన్ని రాజకీయ పార్టీలు సమర్థించినవి ముస్లిం పేరుతో బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని అన్నారు. అనేక రాష్ట్రాలలో బిజెపి ముస్లింల కు రిజర్వేషన్ లు ఇస్తున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్రంలో బీసీ పేరుతో అడ్డుకోవడం సరైనది కాదు. తరతరాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా బీసీలు నష్టపోతారు. అత్యధిక జనాభా గల బిసిలు ఉన్న తెలంగాణరాష్ట్రం. ఈ రాష్ట్రంలో బండి సంజయ్ ,కిషన్ రెడ్డి లు బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు బీజేపీ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎత్తివేయాలని పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నారు. ఇలాగనే బిజెపి అవలంబిస్తే బీసీలు ఎస్సీలు ఎస్టీలు గ్రామాలలో అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలకు ఎలాంటి షరతులు లేకుండా బిల్లులు ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో నిరుపేద కుటుంబలబ్ధిదారులు ఉన్నారని వారికి కూడ ఇండ్ల మంజూరు ఇవ్వాలని ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ , జిల్లా సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి ,కార్యవర్గ సభ్యులు ఎరుకుల నిరంజన్ ,ఆకుల రఘుమయ్య ,జక్కల అంజయ్య , లపంగి రవి ,మదగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ్ అమరవీరుల రెజంగ్లా రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలి :

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :యాదవ్ అమరవీరుల రీజ్లాంగ్ రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని శ్రీకృష్ణ సేవ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రామూర్తి యాదవ్, అఖిల భారత్ యాదవ్ మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట లోని అఖిల భారత యాదవ్ మహాసభ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 13న ఉదయం 10 గంటలకు సూర్యాపేట కు రెజంగ్లా రజ్ కలశ్ యాత్ర వస్తుందని తెలిపారు. యాదవ్ లు భారీ గా తరలిరావాలని పిలుపు నిచ్చారు. 1962 భారత్ చైనా యుద్ధం లో 114 మంది యాదవ్ (అహిర్ )లు అమరులు అయ్యారు. వీరి త్యాగం మర్చిపోలేమన్నారు. అహిర్ రెజిమెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో లో అఖిల భారత యాదవ మహాసభ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న యాదవ్ పెద్ద గట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, వజ్జ వీరయ్యయాదవ్, గొడ్డెటి సైదులు యాదవ్, కోడి సైదులు యాదవ్, వేల్పుల లింగయ్య యాదవ్, నాగయ్య యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, బడుగుల సైదులు యాదవ్, బూడిగే మల్లేష్ యాదవ్, వేల్పుల రవీందర్ యాదవ్, కంచు గట్ల జానయ్య యాదవ్, గిరి యాదవ్, వెంకన్న యాదవ్ బండారు మలేష్ యాదవ్ కుర్ర సైదులు యాదవ్ కుర్ర నర్సయ్య ఉగ్గం బిక్షం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పలు శుభకార్యాలకు హాజరైన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా గొంతుక ):గద్వాల పట్టణంలోని ద్వారక నగర్ లో చెనుగోనిపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘరామిరెడ్డి నూతన గృహా ప్రవేశం,రెండవ రైల్వే గేట్ వద్ద రిసెప్షన్ సత్యనారాయణ వ్రతం, హరిత హొటల్ నందు నామకరణ మహొత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరైన్నారు..వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, జమ్మిచేడు ఆనంద్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, బాలకృష్ణ నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్శ్రీనివాసు లు,ప్రకాశ్,కపట్రాల వెంకట్రామిరెడ్డి, జయన్న,అయ్యప్ప తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులకు.6000. వేల పెన్షన్ ఇవ్వాలి

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ హైదరాబాద్ బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది వికలాంగుల మహాగర్జన సభను దృష్టిలో పెట్టుకొని ప్రెస్ మీటింగ్ పెట్టడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వికలాంగులకు 4000 ఇస్తానని 4000 ఇస్తానని వితంతువులకు మరి వృద్ధులకు 6000 ఇస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చాడు కానీ మాట నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటు ఇప్పుడైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోమని కోరుతున్నాం సెప్టెంబర్ మూడున హైదరాబాదులో వికలాంగుల మహా గర్జన సభ జరగబోతుంది ఈ సభ విజయవంతం చేయగలరని కోరుతున్నాం మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య చిట్యాల సాయన్న ఈ ప్రెస్ మీటింగులో పాల్గొనడం జరిగింది

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



రాజేంద్రనగర్, ఆగస్టు 11(ప్రజా గొంతుక)రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ గ్రామానికి చెందిన గనేమోని లక్ష్మయ్య కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. లక్ష్మయ్యకు నలుగురు కూతుర్లు ఉండగా, తన కూతురు వద్దే నివసించేవాడు.గత శుక్రవారం రాత్రి కుటుంబంతో భోజనం చేసి నిద్రపోయాడు. మధ్య రాత్రి రెండు గంటలకు కూతురు లేచి చూసే సరికి లక్ష్మయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. బంధువులను సంప్రదించినా సమాచారం దొరకకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.2022లో కూడా ఇదే విధంగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిన లక్ష్మయ్యను పోలీసులు వెతికి అప్పగించిన విషయం కుటుంబీకులు గుర్తు చేశారు.తప్పిపోయిన లక్ష్మయ్య చామనఛాయ గులాబి రంగు చొక్కా ధరించి ఉన్నాడు. తెలుగు భాష మాట్లాడగలడు. మతిస్థిమితం సరిగా ఉండదని కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరు

## దేవునిపల్లి. జెడ్పీ స్కూల్ విద్యార్థి ని.అభినందించిన. కలెక్టర్.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి మండలం దేవునిపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు వివిధ రంగాల్లో (ఒకే నిమిషంలో స్టేట్ క్యాపిటల్స్ పేరు చెప్పడం తదితర) వారి ప్రతిభను ప్రదర్శించడంతో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సంతోషం వ్యక్తం చేసర్ నోటు బుక్స్ ను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి చదువు విలువ తెలుసుకొని కష్టపడి చదివి ఇష్టమైన రంగాలలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు

# విద్యార్థుల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యం

### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతులమీదుగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



జడ్చర్ల, ఆగస్టు 11(ప్రజా గొంతుక)జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మండలంలోని గంగాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది.జడ్చర్ల శాసనసభ్యుడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్వయంగా విద్యార్థులకు మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం కాపాడటం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, పాఠశాలల్లో ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతాయని తెలిపారు. నట్టల వల్ల కలిగే సమస్యలు, వాటి నివారణపై విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెప్పారు. పాఠశాల యాజమాన్యం అభ్యర్థన మేరకు డైనింగ్ హాల్, అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే పెద్దయిపల్లి దగ్గర ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ పాఠశాల, ట్రిబుల్ ఐటీ కళాశాల జడ్చర్ల సమీపంలో మంజూరైనట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం విద్య మరియు వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నానని అన్నారు.రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు రాఖీ కట్టడం తనకు ఆనందాన్ని కలిగించిందని, గంగాపూర్ గ్రామాన్ని రాబోయే రోజుల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వాగ్దానం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, ఏఎంసీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, మండల విద్యాధికారి, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ వారు,ఆగస్ట్ 11,2025 బాలికల సాధికారతపై దృష్టి పెట్టిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ వాయిస్ 4 గర్ల్స్, ఇప్పుడు బాలుర కోసం కూడా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తూ,జీవన నైపుణ్యాలు మరియు లింగ సమానతపై అవగాహన పెంచడంపై దృష్టిసారించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్ అన్నారు.ఈ క్రమంలో కల్కచర్ల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో “బాయ్స్ ఫర్ చేంజ్ %-%పర్ ప్లేస్” పేరుతో 10 రోజుల కార్యాచరణాత్మక శిక్షణా శిబిరం ప్రారంభమైంది.వాయిస్ 4 గర్ల్స్ సంస్థ విశ్వసించేది సమాజంలో మార్పు అనేది కేవలం బాలికలతోనే కాదు,బాలురలోనూ తలెత్తాలి.బాల్యంలో సరైన మార్గదర్శనం లేకపోతే,వారు పురుషులుగా ఎదిగిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ సంస్థ భావిస్తోంది. అందుకే,ప్రతీ సంవత్సరం బాలుర కోసం రెండు ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులు ఈ శిబిరాల ప్రయోజనాన్ని పొందారు.ఈసారి కుల్కచర్ల పాఠశాలలో జరుగుతున్న శిబిరానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ జే.కార్తిక్ రమణ సాయి సమర్థవంతంగా నాయకత్వం వహించగా,ఐదుగురు రిత్విక్ చరణ్,హర్ష్ పటేల్,ప్రణీత్ పాల్,సంజయ్ రెడ్డి కౌన్సిలర్లు చురుకుగా పాల్గొంటున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్ శిబిరానికి మార్గనిర్దేశనం చేసి,ప్రోత్సాహం అందిస్తున్నారు.విద్యార్థులకు లింగ సమానత,మానసిక ఆరోగ్యం, సంబంధాలు,హక్కులు,బాధ్యతలు వంటి కీలక అంశాలపై చర్చలు, సమూహ చటువాట్లు మరియు ఆటల ద్వారా శిక్షణగా ఇవ్వబడుతోంది.ప్రతి రోజూ విద్యార్థులు ఎనర్జైజర్ ఆటలతో ప్రారంభించి, అనుభవాలను పంచుకునే సెషన్లు మరియు ఆలోచనను ఉద్రేకపరచే చర్చల్లో పాల్గొంటున్నారు.ఈ క్రియాకలాపాలు బాలురలో స్వీయ అవగాహన పెంపొందించడమే కాకుండా సమానత్వంపై దృక్పథాన్ని నిర్మించడంలో సహాయపడుతున్నాయి.వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్,ప్రాజెక్ట్ మేనేజర్ బాను సమీర్ ఇలా వ్యాఖ్యానించారు.“బాలురూ వాయిస్ శిబిరాల్లో పాల్గొన్నప్పటి నుంచి తమ చుట్టూ ఉన్న లింగ వివక్షను ప్రశ్నించడం మొదలుపెట్టారు.‘అబ్బాయిలు ఏడవకూడదు’,అమ్మాయిలు వంటింట్లో ఉండాలి’ వంటి రుఢీబద్ధమైన అభిప్రాయాలను తిరస్కరిస్తున్నారు.ఈ మార్పు చూడడం గర్వకారణం.” శిబిరం ముగింపు కార్యక్రమంలో, విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను సృజనాత్మక ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శిస్తారు.అనంతరం వారందరికీ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయబడతాయి. ఈ విధంగా, వారు లింగ సమానత కోసం పోరాడే యువ అంబాసిడర్లుగా ఎదిగే దిశగా ముందడుగు వేస్తారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేంధర్ రాథోడ్, గోపాల్, సతీష్, రమేష్,రాములు,రాజు, నర్సింహులు,శ్రీకాంత్,వంశీ కృష్ణ,వెంకటయ్య,కృష్ణ,మరియు నర్సు విద్యార్థులు ఉన్నారు.

### కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చిన రైతులు రైతు

## బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట మండలం ఏవో ఖాదర్ హుస్సేన్18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగి అర్హత గల రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని జమ్మికుంట మండలం ఏవో ఖాదర్ హుస్సేన్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసు బుక్కు పొందిన రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్నట్లయితే ఏదైనా కారణాల వల్ల రైతు మరణించినట్లయితే నామినీకి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు రైతు బీమా పథకం కింద అందించబడతాయి జూన్ 5 2025 లోగా కొత్త పాసుబుక్కు పొందిన రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తులు చేసుకోవాలి గతంలో రైతు బీమా కు దరఖాస్తు చేసుకొని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే సంబంధిత ఏఈఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరి తేదీ ఆగస్టు 13 2025 వరకు రైతు సోదరులు సమయం తక్కువగా ఉన్నందున గడువు మూయకముందే రైతు బీమా కి దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు కొరకు రైతు బీమా దరఖాస్తు ఫారం భూమి పట్టాదారు పాసుబుక్కు లేదా రిజిస్ట్రేషన్ అయిన ప్రొసీడింగ్స్ కాపీ పట్టాదార్ ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ను జతపరిచి రైతు స్వయంగా ఆగస్టు 12 లోగా ఏఈఓ లను సంప్రదించగలరు

## టౌన్ ప్లానింగ్ అధికారి పై ప్రజావాణి లో ఫిర్యాదు





ప్రజా గొంతుక న్యూస్ / హుజురాబాద్ ప్రతినిధి / రాజు యాదవ్హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే గారికి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా మరియు సెట్ బ్యాక్ తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మరియు కొన్ని నిర్మాణాలు పురపాలక సంఘం నుండి అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా కొద్ది స్థలానికి అనుమతులు పొంది తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు గడిచిన సంవత్సర కాలంగా యదేచ్ఛగా పుట్ట గొడుగుల్లా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు అని ఇట్టి విషయమై పురపాలక సంఘం హుజరాబాద్ కమిషనర్ గారికి సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది తెలిపారు ఈ క్రమంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా తప్పకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఈ విషయం పై విచారణ జరపాలని మున్సిపల్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకునేంత వరకు ఉన్నత అధికారులకు సంబంధిత మంత్రి గారికి ఫిర్యాదు చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 12 ఆగస్టు 2025

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు11 : మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సోమవారం రోజున నర్సాపూర్ లోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం రోజున శివంపేట,కుల్చారం మండలాలకు చెందిన బాధిత కుటుంబాలకు 68 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయించుకొని సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవడం జరిగింది.మంజూరైన చెక్కులను కుటుంబాలకు అందజేయడంతో కొంతమేర ఉరాటాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ శ్రీ సీతారామచంద్ర స్వామీ దేవాలయ నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దేవాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి నూతన కమిటీ కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. దేవాలయ ధర్మకర్తలు వరకాంతం అమృత సురేందర్ రెడ్డి,వరకాంతం రంగారెడ్డి సరళమ్మ,హాజరైనారు. అధ్యక్షులు గా పన్నాల రాజురెడ్డి,ఉపాధ్యక్షులు రావుల శ్రీశైలం,బొమ్మ సాలయ్య,ప్రధాన కార్యదర్శి బొమ్మ లింగసామి,కోషాధికారి పున్న పద్మ కార్యవర్గ సభ్యులు పొట్ట నరసింహా దేవిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కుంటి గణేష్ కోయిగుర రాజేష్ పనుమటి బాల్ రెడ్డి చీమకండ్ల శ్రీనివాస్ పందుల లింగస్వామీ,పెంబళ్ల లింగస్వామీ గోవర్ధన్ బిట్టు రాము సుంకరి సురేష్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయ చెర్మన్ వరకాంతం జంగారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,హాజరైనారు ఈ కార్యక్రమములో బొమ్మ మైసయ్య సుర్వి నరసంహా గౌడ్ ,బాబా షరీఫ్,బడుగు ప్రజాపతి వరకాంతం రంగారెడ్డి, రాసాల జంగయ్య,సుర్కంటి మోహన్ రెడ్డి బింగి బాలరాజ్ చీమర్ల లింగస్వామీ,కోయిగుర బాబు,జక్క జంగారెడ్డి జక్క యాదిరెడ్డి,మాచర్ల సంతోష్ కుమార్ ఊదరి రమేష్,బొమ్మ రాములు పనుమటి శివారెడ్డి,వడ్డేపల్లి పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురానున్న 48 గంటల్లో ఆ తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రంలో, సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అల్పపీడన ద్రోని ఏర్పడడం ద్వారా మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తుఫాను హెచ్చరికల కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర రూరల్ సీఐ డీ. మధు కోరారు. కృష్ణ నదీ పరివాహక ప్రాంతంలో ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా కట్టలేరు మధిర వైరా రివర్లు వీటితోపాటు చెరువులకు వరద నీరు వచ్చే ప్రభావం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే చేపల వేటకు, పశువులను ఏరులలోకి చెరువులలోకి తీసుకువెళ్లే వారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇటువంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారుతున్న క్రమంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయాలని, రాత్రి వేళల్లో వర్ష ప్రభావం తో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఉపకరణాల వాడకానికి దూరంగా ఉండాలని, వరద నీటి ప్రవాహాల నేపథ్యంలో ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ఆయా మండలాల మండల అధికార యంత్రంగానికి అదే విధంగా పోలీస్ శాఖ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ పరిధిలోని మధిరరూరల్ బోనకల్ ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్వోలు సిబ్బంది విధి నిర్వహణ కార్యక్రమాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

## ఘనంగా పోచమ్మ తల్లి పలారం బండి ఉత్సవాలు.

ఉత్సవాల్లో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి.



మద్దూరు:(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:11::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామంలో కురుమ సంఘం యూత్ ఆధ్వర్యంలో, పోచమ్మ తల్లి పలారం బండి ఉత్సవాలను ఆదివారం నాడు ఘనంగాయువకుల కేరింతల మధ్య డోలు వాయిద్యాలతో, ఊరేగింపు నిర్వహించారు. మరియు ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర టి.పి.సి.సి కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జెడ్పిటిసి "గిరికొండల్ రెడ్డి" పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా గిరికొండల్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని, తమ కుటుంబాలు చల్లగా ఉండాలని పోచమ్మ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ ఎల్లకాలం సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, స్థానిక మద్దూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బియ్య మహేష్, మండల నాయకులు పుల్లూరి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాకాల ప్రవీణ్, ఇరి నరేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు ఇరీ రాజు, ఉపాధ్యక్షుడు గుల్ల రాజు, బియ్య ఉమేష్, ఒగ్గు రవి, మేక బాలకృష్ణ, బోగల్ల మల్లేశం, బొమ్మ నాగరాజు, శివలింగం, కొండురి భాస్కర్, వజ్జల రవి, బొమ్మ శ్రీశైలం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి పై కాంగ్రెస్ నేత ఫైర్ :



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:మునుగోడు నియోజకవర్గంలోని చండూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, చండూరు,మర్రిగూడ కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఆ పార్టీ నాయకులు చలమల కృష్ణారెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడారు. మంత్రి పదవి పంచాయతీని పక్కనపెట్టి మునుగోడు అభివృద్ధి చేయాలని కోరారు. మంత్రి పదవి విషయం హైకమాండ్ చూసుకుంటుంది అన్నారు .అభివృద్ధి విషయంలో మన మునుగోడు నియోజకవర్గం వెనుకబడితే ఊరుకునేది లేదని ఆయన అన్నారు .చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చలమల్ల తెలిపారు.

## 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను సందర్శించిన ఎమ్మెల్యే...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా గొంతుక):గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను ఎమ్మెల్యే సందర్శించి భోజనము ప్రజలకు వడ్డించారు. అదేవిధంగా ప్రజలతో భోజనం ఎలా ఉందని విషయాన్ని అడిగి తెలుసుకోవ డం జరిగింది.ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్, షకుర్ నాయకులు నాగేంద్ర యాదవ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జైల్లు రాహుల్ సంకల్పాన్ని అణచివేయలేవు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బిహార్ అసెంబ్లీ ఎన్నికల వాతావరణంలో ఓట్ల జాబితా సవరణపై నిరసనగా "ఓటు చోరీ" నినాదాలతో కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్ష పార్టీల నేతలు చేపట్టిన భారీ మార్చ్ ఢిల్లీలో ఉద్రిక్తత రేపింది. ర్యాలీకి అనుమతి లేదని పోలీసుల హెచ్చరికల మధ్య, సంసద్ మార్గ్‌ను బారికేడ్లతో మూసివేశారు. దీంతో పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విపక్ష ఎంపీలు నడిరోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని భావించిన ఢిల్లీ పోలీసులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకొని ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై స్పందించిన డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ "ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తే అడ్డుకోవడం తగదు. జైల్లు రాహుల్ గాంధీ సంకల్పాన్ని అణచివేయలేవు. విపక్ష సభ్యుల గొంతులను మూయించేందుకు చేసిన ఈ ప్రయత్నం ప్రజాస్వామ్యానికి ముప్పు" అని తీవ్రంగా ఖండించారు.



## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశభక్తిని చాటుదాం అనే నినాదంతో...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా గొంతుక ):ఈ కార్యక్రమంలో భాగంగా గద్వాల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని స్పందన పాటల పోటీలలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నది.గద్వాలలోని బాల భవన్ లో బహుమ తుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి గారిచేతుల మీదుగా షీల్డ్ బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ విజయరత్నం, మరియు హై స్కూల్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించడం జరిగింది.




## మత్తు పదార్థాలను అరికట్టాలి

ప్రజా గొంతుక ఆగస్టు 11 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల విక్రయాలను నియంత్రించి యువత భవిష్యత్తును కాపాడాలి అని ప్రగతి శీల యువజన సంఘం పీ వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు.ములకలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ లో పాల్గొని మాట్లాడారు.ఈ ర్యాలీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ అనంతరం సాయిబాబా గుడి వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ములకలపల్లి మండల ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేసిన సభలో జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.యువత డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,యువత డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాడాలని,ప్రభుత్వం మత్తు పదార్థాలను అరికట్టే చర్యలు తీసుకొని యువత భవిష్యత్తు ను కాపాడాలని గ్రామాలలో బెల్టు షాపులు నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ డివిజన్ అధ్యక్షులు పద్దం లక్ష్మణరావు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నగరికంటి నాగేశ్వరరావు పి వై ఎల్ డివిజన్ నాయకులు ఓరుగంటి శ్రీను పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు నుపా సరోజిని పి వై ఎల్ మండల నాయకులు సవల్ల శివ సున్నం వీరస్వామి కొండ్రు వెంకటేష్ కోర్సా వెంకటేష్ తానం రాజ్ కుమార్,సోడే బద్రి తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 11 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13,14వ డివిజన్ కొలన్ నారాయణ రెడ్డి కాలనీ బి.ఆర్.ఎస్ నాయకులు వెంకట రమణారెడ్డి జెట్టి, నరేష్ నల్లూరి శ్రీనివాస రెడ్డి చిర్ర ల మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉపేందర్ మునిని, అప్పారావు గరికిపాటి,పురుషోత్తం కలిమెల, శ్రీనివాస రెడ్డి పింగళి, వెంకటరామి రెడ్డి జెట్టి, రవీందర్ రెడ్డి జెట్టి, నాగరాజు కల్లె, సురేష్ కుక్కల, సీతారామి రెడ్డి జెట్టి, జనార్దన్ రెడ్డి బిజ్జుల, సత్య నారాయణ యాదవ్ దేవరబోయిన, పావం చౌదరి నల్లూరి, సుధీర్ రెడ్డి శానంపూడి, శ్రీధర్ రెడ్డి పోరెడ్డి,శ్రీనివాస రావు అన్నీ, సంతోష్ రెడ్డి కోయగూర, కైలాష్ మధురాంతకన్, కృష్ణా రాడి టేకుల, శ్రీకాంత్ రెడ్డి సూరం, సత్యమరాయుడు కెండపల్లి, జయపాల్ రెడ్డి పడమటి, విజయ్ కుమార్ కావూరు, లక్ష్మణ్ రెడ్డి ఏ, నాగి రెడ్డి జొన్నల, వీరారెడ్డి గుత్తికొండ, ప్రవీణ్ రెడ్డి కోదూరు, వీరారెడ్డి దేవరపల్లి, హనుమ ప్రసాద్ వి కె ఎస్, మునిందర్ రెడ్డి కాంతాల, బద్రీ ప్రసాద్ నక్కిమ, అన్వేష్ గౌడ్, సుదర్శన్ రావు డివి, కృష్ణ కిషోర్ నల్లూరి , సింగరావు నల్లూరి, సుధా చిర్రా, ప్రమీల పెమ్మెత్స, అనంత లక్ష్మి జెట్టి, సుధీంద్ర రాజు పెనుమత్స, శ్రీనివాస్ కొండబతిమి, పెమ్మెత్స సుబ్బరాజు, రవి కుమార్ రెడ్డి తీగల కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## చలమల కృష్ణారెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చలమల కృష్ణారెడ్డి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పుకుంటున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం బిజెపి పార్టీలో కొనసాగుతూ చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన మోసం చాలా పెద్దదని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అన్నారు.బిజెపి పార్టీలో ఉండి మొన్నటి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని ఓడించాలని చూశాడు, కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం చేయాలని ప్రయత్నించాడుకాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితులలో అధికారంలోకి రాకుండా చూడాలని ప్రయత్నించాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఉత్తంకుమార్ రెడ్డి ని జానా రెడ్డి ని ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఇష్టమైన బూతులు తిట్టాడుసంపాదించిన సొమ్మును కాపాడుకోవడానికి నల్ల దందాలను కాపాడుకోవడానికి ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావాలని చూస్తున్నాడు ఎట్టి పరిస్థితుల్లో ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోము ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే తప్ప ఉపయోగం లేదు కాంగ్రెస్ పార్టీలో ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోమని ఆయన అన్నారు.

# రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా గొంతుక):దొంగ ఓట్లను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుందని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుయ్య బట్టారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్. కృష్ణ, నియోజకవర్గ సమన్వయ. లక్కాకుల కర్త సతీష్ లు మాట్లాడుతూ దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత.రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు.గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసిందన్నారు.వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీని అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలన చాటి చెబుతుందన్నారు.ప్రతిపక్షాల మద్దతుతో గద్దినెక్కిన బిజెపి పార్టీకి ఇదే చివరి అవకాశమని రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. వెంకటేష్, బ్రహ్మం, పాకనాటి కృష్ణ, పరశురాం,ఎల్ఐసీ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





వెంకటాపురం ఆగస్టు 11 ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్:వెంకటాపురం మండలం, ములుగు జిల్లా, ఈరోజు ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన గౌ " వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క గారు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు, ఆయిల్ షెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి గారు విచ్చేసినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కిరణ్ కుమార్ వర్మ మరియు రిటైర్ సీనియర్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గణపతి రావు గారు పాల్గొనడం జరిగింది. పాల్గొని ప్రజలు వ్యవసాయంలో ఇబ్బంది పడుతున్నారని వాళ్ల ఆర్థిక వ్యవస్థను పెంచడానికి కృషి చేస్తున్నామని గౌరవ మంత్రివర్యులు సబ్సిడీ మీద పామాయిల్ సాగు చేయడానికి రిఫైనరీ సంస్థలు ప్రారంభించారు రైతు లాభమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా చెప్పారు.

# నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు.



ప్రజా గొంతుక చేర్యాల: ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ గుడిసె లేని గ్రామాలే లక్ష్యమని ఆయన అన్నారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మతో నెరవేరుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షాలకు మెనిఫెస్టోలో లేని సన్నబియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, జనగామ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. మండల అధికారులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకోవాలని కోరారు. లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు.సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. రాంపూర్ గ్రామాన్ని పైలేట్ ప్రాజెక్ట్ కింద నియమించేందుకు కృషి చేసిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి బండారి కనకయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్,కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ శెట్టే ఓజయ్య,శెట్టే కొమురయ్య,బండారి సిద్దయ్య, బీరయ్య,బోప్పనపల్లి బాలేష్, బండారి శ్రీనివాస్, బోప్పనపల్లి కిష్టయ్య,బండారి చంద్రయ్య తో పాటు కాంగ్రెస్, కుర్మ సంఘం నాయకులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి విద్యాసంస్థల బంద్ కు పిలుపు.

ప్రజా గొంతుక చేర్యాల : నేటి విద్యాసంస్థల బంద్ ను రాష్ట్ర ప్రభుత్వం మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చేర్యాల అస్తిత్వం ఉనికి, ఆత్మగౌరవం కోసం జరిగే పోరాటంలో భాగంగా నేడు మంగళవారం జరిగే విద్యాసంస్థల బంద్ లో పాఠశాలలు, ప్రైమరీ, హై స్కూల్, గురుకుల, మోడల్, కస్తూరిబా, జూనియల్, డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ లో పాల్గొననున్నాయని అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా నలిగిపోతున్నటువంటి రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత జాప్యం చేయకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాలమోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్,నంగి కనకయ్య, కర్రే నర్సిరెడ్డి, లింగంపల్లి బాబు, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడి పోటీలో రాజోజుల శివ



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇరుకుల్ల వీరేశంభారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవికి గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద యువ విద్యార్థి పోటీలో నిలిచి స్థానికంగా వార్తల్లో నిలిచారు.పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన రాజోజుల శివ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థిగా అత్యంత చురుకుగా పాల్గొన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ విద్యార్థి శివ సుల్తానాబాద్ లో రికార్డు స్థాయిలో నిర్వహించిన దీక్షా శిబిరంలో అనునిత్యం పాల్గొని అనేకమంది టిఆర్ఎస్ నాయకులను ఆకట్టుకున్నారు. ఉద్యమ సమయంలో అనేకమంది టిఆర్ఎస్ నాయకులతో పరిచయాలు ఏర్పడి ఆ క్రమంలో విద్యార్థి యువ నాయకుడిగా ఎదిగారు. యువ నేత బాల్క సుమన్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ల సహకారంతో టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రధాన కార్యదర్శిగా మరియు ఇతర హెూదాలలో పనిచేసి అనేకమంది బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల మెప్పును సంపాదించారు. ప్రస్తుతం కరీంనగర్లో లా చదువుతున్న అవివాహితుడైన ఈ విద్యార్థి రాజకీయ ప్రస్థానం.. కళాశాల విద్యార్థి నాయకుడు స్థాయి నుండి బీఆర్ఎస్ విద్యార్థి విభాగంలో రాష్ట్రస్థాయిలో పనిచేసిన అనుభవాన్ని పురస్కరించుకొని పలువురు బీఆర్ఎస్ నేతలు మద్దతుగా నిలుస్తున్నారు. వీరు నిరుపేద గ్రామీణ బిసి విద్యార్థి రాజోజుల శివ ను టి ఆర్ ఎస్ వి రాష్ట్రస్థాయి అధ్యక్షుడిగా నియమించాలని కేటీఆర్ కు సిఫారసు చేస్తున్నట్టు తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమకారులు మరియు వివిధ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులైన రాజేష్ నాయక్, రాజేందర్,ప్రశాంత్ లాంటివారు రాజోజుల శివకు మద్దతుగా నిలిచి విద్యార్థి విభాగానికి రాష్ట్ర అధ్యక్షులు గా నియమించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు అగ్ర నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు సిఫారసు చేస్తున్నట్టు సమాచారం. ఏమైనప్పటికీ అన్ని అర్హతలు పుష్కలంగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈ గ్రామీణ నిరుపేద విద్యార్థికి రాష్ట్రస్థాయి అధ్యక్ష పదవి దక్కుతుందా లేదా అనేది కేటీఆర్ తేల్చాల్సి ఉంది.

# అల్ప పదాలతో రాసిన కవిత చిరకాలం నిలుస్తుంది: డాక్టర్ అంపశయ్య నవీన్





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎర్రబాటి రాజగోపాలరావు రచించిన "మా బాపు కవితా ఝరి" అనే కవితా సంపుటిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ హనుమకొండలో ఆవిష్కరించారు. గతంలో ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఎందరో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిన ఆయన తన జీవితకాలంలో రాసుకుని పదిలపరుచుకున్న అనేక కవితలను కుటుంబ సభ్యులు సేకరించి మరణానంతరం సుమారు 13 సంవత్సరాల తర్వాత గ్రంథం గా ప్రచురించారు. ఈ కవితా సంపుటిని ఆవిష్కరించిన అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. సరళమైన భాషలో అల్ప పదాలతో రాసిన కవిత చిరకాలం నిలుస్తుందని తెలిపారు. తండ్రి మరణానంతరం ఆయన రచనలను సేకరించి ప్రచురించడం చిరకాలం జ్ఞాపకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కవి బిల్ల మహేందర్ కవితా సంపుటిని సమీక్షిస్తూ.. రచయిత తన కవితల ద్వారా హృదయాన్ని ఆవిష్కరింప చేసుకున్నారని తెలిపారు. సంపుటిలోని 36 కవితలలో కొన్నింటిని విశ్లేషిస్తూ.. ఆయనలో దైవభక్తి , ప్రశ్నించే తత్వంతో పాటు మానవీయ విలువలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కవి, పండితులు విఆర్ విద్యార్థి మరియు కంది శంకరయ్యలు మాట్లాడుతూ.. తెలుగు, ఇంగ్లీష్ మరియు ఉర్దూలలో ఆయనకు గల పాండిత్యాన్ని కొనియాడారు. చందో బద్ధంగాను మరియు వచనంలోనూ ఆయన రాసిన కవిత్వంలో దార్శనికత మరియు సామాజికతలు దాగి ఉన్నాయని తెలిపారు.రచయిత కుమారుడైన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రావు స్వగ్రామాన్ని మరిచిపోకుండా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారని కొనియాడుతూ ఆయనను సత్కరించారు.మారేపల్లి రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు హరి ప్రకాష్ రావు సుదర్శన్ రావు, సదాశివశంకర్ పద్మలత, శీల, వసుమతి, రూపా దేవి లతోపాటు అభిమానులు బొంగోని లింగయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :11 మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను,ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులపై ఉందని అన్నారు. వారి పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తరచు ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడమే కాకుండా, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.